విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

గురువారం 10 జులై 2025 8 పేజీలు

మోడి, అమిత్‌షాలే... ప్రజాద్రోహులు

- దేశంలో ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి
- అందరూ మేల్కోవాలి
- ఆర్థిక వ్యవస్థను ధ్వంసం చేస్తున్న మోడీ అమిత్ షాలు
- దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీని అమలు చేస్తున్న మోడీ
- సార్వత్రిక సమ్మె సక్సెస్
- సిపిఐ జాతీయ కార్యదర్శి కే.నారాయణ

- వార్త 2వ పేజీలో



రాష్ట్రంలో ఏ పంటకు..
గిట్టుబాటు ధర లేదు

- కూటమి ప్రభుత్వంలో రైతులు కన్నీళ్లు పెడుతున్నారు
- రైతుల పక్షాన వైసిపి ఉద్యమం చేస్తుంది
- మామిడి పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి
- మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి

రాష్ట్రంలో నేడు ఏ పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు కన్నీళ్లు పెడుతున్నారని వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెప్పారు. బుధవారం చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మార్కెట్ యార్డులో మామిడి రైతుల ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి కూటమి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

- వార్త మెయిన్‌లో

శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్, సత్యవేడు

EMERGENCY 24 hr SERVICES

- కాచి వడగట్టిన నీటిని తాగుదాం..
- దోమ తెరలను వాడుదాం.. ఆరోగ్యాన్ని కాపాడుకుందాం

పేద ప్రజల అభ్యున్నత కోసం కార్మిక వర్గాల సంక్షేమానికి నిరంతరం సేవ చేస్తున్న విశాలాంధ్ర దిన పత్రికకు 73వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

డాక్టర్. రాజేంద్రన్
శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్ అధినేత, సత్యవేడు, తిరుపతి జిల్లా.

శ్రీ సాయి గణేష్ భారత్ గ్యాస్ ఏజెన్సీ, సత్యవేడు

- ఏడాదికి ఒకసారి రెగ్యులేటర్, గ్యాస్ పైపులను మార్చాలి
- సిలిండర్లను ఎల్లప్పుడు నిటారుగా ఉంచాలి, పడుకోబెట్టకూడదు.
- పడుకునే ముందు, బయటకెళ్లేటప్పుడు రెగ్యులేటర్ ఆఫ్ చేసుకోవాలి
- వాల్వ తెరిచే ముందు గ్యాస్ లీకేజీ ఉందో లేదో నిర్ధారణ చేసుకోవాలి

నిజాలను నిర్భయంగా వెలికితీస్తూ... ప్రజా పక్షాన నిలబడి అక్షర పోరాటం చేస్తున్న విశాలాంధ్ర తెలుగు జాతీయ దిన పత్రికకు 73వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ..... సిబ్బందికి, పాత్రికేయులకు హృదయపూర్వక శుభాకాంక్షలు

జి. కృష్ణమూర్తి
శ్రీసాయిగణేష్ భారత్ గ్యాస్ ఏజెన్సీ, సత్యవేడు

శ్రీ విద్య హైస్కూల్ (ఇంగ్లీష్ మీడియం)
కోటమిట్టవీధి, సత్యవేడు

సత్యవేడు నియోజకవర్గంలో విద్యా ప్రమాణాలకు పెద్దపీట వేస్తూ ఎల్‌కేజి నుండి పదవ తరగతి వరకు చదువుకుంటున్న విద్యార్థులకు అర్హతగల టీచర్స్ బృందంతో బోధన చేస్తూ ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నది శ్రీ విద్య హైస్కూల్.

విశాలాంధ్ర జాతీయ తెలుగు దినపత్రికకు 73వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

డి. నాగయ్య
కరస్పాండెంట్, శ్రీవిద్య హైస్కూల్.
సెల్: 9959695964

డి.రాధ
ప్రిన్సిపాల్, శ్రీవిద్య హైస్కూల్, సత్యవేడు.

27 Years of Excellence
మాస్టర్స్ స్కూల్
సత్యవేడు

సత్యవేడు నియోజకవర్గంలో క్వాలిఫైడ్ టీచర్స్ బృందంతో విద్యార్థులకు విద్యాబోధన చేస్తూ ప్రతి విద్యార్థి అత్యున్నత ఉత్తీర్ణత సాధించడంలో నేటికి అగ్రస్థానంలో కొనసాగుతున్న ఏకైక విద్యాసంస్థ మాస్టర్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్.

విశాలాంధ్ర జాతీయ తెలుగు దినపత్రికకు 73వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

కె.చంద్రశేఖర్ రెడ్డి
డైరెక్టర్, మాస్టర్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్, సత్యవేడు

యం. శ్రీనివాసుల రెడ్డి
డైరెక్టర్, మాస్టర్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్, సత్యవేడు

ప్రజా ద్రోహులు

విశాలాంధ్ర - తిరుపతి : దేశంలో అపక్రటితో ఎమర్జెన్సీని అమలు చేస్తూ మోడీ అమిత్ షాలు ప్రజా ద్రోహులుగా మిగిలిపోతున్నారని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ తీవ్రంగా మండిపడ్డారు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా తిరుపతిలో అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన సార్వత్రిక సమ్మె ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ముందుగా స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్దన్న అంబేద్కర్ విగ్రహం నుండి భారీ ర్యాలీ నాలుగు కాళ్ల మండపం వరకు సాగింది నాలుగు కాళ్ళ మండపం వద్ద జరిగిన బహిరంగ సభకు సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మోడీ అమిత్షాల కార్మిక ప్రజా వ్యతిరేక విధానాల వల్ల దేశం అస్తవ్యస్తంగా మారుతున్నదని ప్రధాని అంబానీలకు దేశ సంపదను అప్పగించడం వల్ల ఆర్థిక వ్యవస్థ పూర్తిగా ధ్వంసమైపోతున్నదని ఆయన తీవ్రంగా విమర్శించారు నేడు దేశవ్యాప్తంగా శ్రామికులంతా బజారులోకి వచ్చి ఆందోళన చేస్తున్నారంటే మోడీ ప్రభుత్వం ఎంత దుర్మార్గంగా వ్యవహరిస్తుందో కనిపిస్తుందన్నారు. కార్మిక హక్కులన్నిటినీ కాలరాసి నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకురావడం దుర్మార్గం అన్నారు. ఆ నాలుగు కోడ్స్ వల్ల సంఘం పెట్టుకోవడానికి వీలు లేదు ప్రశ్నించే హక్కు లేదు వివిధ రకాల అంశాలతో నాలుగు కోట్స్ ఉన్నాయన్నారు 17 లక్షల కోట్ల రూపాయలు బ్యాంకు నుంచి అప్పులు తీసుకొని ఎగ్గొట్టి లండన్ లోనో కెనడాలోనో జల్సాలు చేస్తున్న వారంతా మోడీ దత్తపుత్రులేనని అన్నారు 29 మందిలో 28 మంది గుజరాతీకి చెందిన వారిని ఒక్క విజయమాల్య మాత్రమే కర్ణాటక చెందిన వాడిని చెప్పుకొచ్చారు ఒకవైపు పబ్లిక్ సెక్టార్లన్నీ అదానీ, అంబానీ లకు అమ్మేస్తూ పర్మినెంట్ ఉద్యోగుల లేకుండా చేస్తున్నారని ఆవేదన చెందారు సాక్షాత్ ముఖ్య మంత్రి ఆఫీసుకు వెళ్లి విచారిస్తే అక్కడ అంతా అవుట్సోర్సింగ్ వాళ్ళే ఉన్నారు పర్మినెంట్ ఉద్యోగులు లేకపోవడం ప్రమాదానికి దారి తీస్తుందని సూచించారు అవుట్సోర్సింగ్ వారు టెర్రరిస్టులకు అమ్ముడుపోయి బాంబులు పెట్టి వెళ్లిపోతే దానివల్ల ఎంత ప్రమాదం వాటిల్లుతుందో ముఖ్యమంత్రికి తెలియదా అని ప్రశ్నిం చారు పర్మినెంట్ ఉద్యోగులు అయితే వారు బాధ్యతాయుతంగా పనిచేయడానికి అవకాశం ఉంటుందని ఆ దిశగా ప్రభుత్వాలు శాశ్వత ఉద్యోగ నియామకాలు చేయాలన్నారు టీటీడీలో 16 వేల మంది పర్మినెంట్ ఉద్యోగులు ఉండేందుకు అవకాశం ఉన్న కేవలం 5000 మందిని మాత్రమే పర్మినెంట్ ఉద్యోగులుగా పెట్టి మిగిలిన వారంతా ఔట్సోర్సింగ్ ఉద్యోగులనే పెట్టుకుంటు న్నారని శాశ్వత ఉద్యోగులు లేకపోవడం వల్ల దినదిన గండం నూరేళు ఆయుషుగా ఉండే ప్రమాదం వస్తుందని హెచ్చరించారు. ఫెడరల్ వ్యవస్థను లౌకిక వ్యవస్థను రద్దు చేస్తూ అపక్రటితో ఎమర్జెన్సీ నీ అమలు చేస్తూ పార్లమెంటుకు ప్రజాస్వామ్యానికి ప్రమాదం రాబోతున్నదని న్యాయ వ్యవస్థకు తీరని ఆటంకం కలిగిస్తుందని ఇది చీకటి ప్రభుత్వంగా ఉన్నదని అంబానీ ఆధానీలకు ప్రభుత్వ సంస్థలను అమ్మేస్తూ ఆర్థిక వ్యవస్థను ధ్వంసం చేస్తున్నారని వీటి అన్నిటిని కాపాడుకోవడానికి అన్ని కార్మిక సంఘాలు ఆందోళన చేస్తున్నారని ఈ ఆందోళనకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇస్తున్నాయని ఇది కేంద్ర ప్రభుత్వానికి ఒక హెచ్చరిక లాంటిది అన్నారు. కార్మికుల ఆందోళన ద్వారా కేంద్ర ప్రభుత్వం వినకపోతే మోడీకి ఘోరీ కడతామని హెచ్చరించారు. సిఐటియు రాష్ట్ర నాయకులు కందారపు మురళి, ఐఎఫ్టియు జిల్లా నాయకులు పి వెంకటరత్నం లో మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రధానమంత్రి మోడీకి ఎనిమిది గంటల పని దినాన్ని రద్దు చేస్తూ 10 గంటల పని దినాన్ని తీసుకురావడం మంత్రుల సమావేశం వేసి చట్టం చేయడం చంద్రబాబుకు తగదని హెచ్చరించారు 10 గంటల పది దినాల వల్ల రాత్రి వేళల్లో మహిళల దగ్గర పని చేయించాలని దురాలోచన మంచిది కాదన్నారు కార్మిక చట్టాలన్నీ రద్దు చేస్తూ లేబర్ కోర్సును తీసుకురావడం అంటేనే భారత ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని మోడీ ప్రభుత్వం అగౌరపరుస్తున్నదని వారు తీవ్రంగా విమర్శించారు . దేశవ్యాప్తంగా 22వ సార్వత్రిక సమ్మె దిగ్విజయంగా విజయవంతం అయిందని కార్మికుల పోరాట ఫలితంగా మోడీ లో మార్పు రావాలని ఆకాంక్షించారు లేనిపక్షంలో 2029లో మోడీని ఇంటికి పంపించడం ఖాయమని హెచ్చరించారు ఈ సార్వత్రిక సమ్మెలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు కే శివారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కె రాధాకృష్ణ జె విశ్వనాథ్ ఎన్ డి రవి , కే వై రాజా ఎం శివ మహేంద్ర శ్రీనివాసులు నర్సింలు అల్లాబక్షు జె నాగరాజు , ప్రమీల , విజయ, కవిత, పార్వతి, సిఐటియు నాయకులు వేణు మాధవ్, సుబ్రహ్మణ్యం, బుజ్జమ్మ, ఐఎఫ్టియు నాయకులు రామిశెట్టి వెంకయ్య, విజయ్, గంగాదేవి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి సేవలో జైళ్ల శాఖ డీజీ

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: ఆంధ్రప్రదేశ్ జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ (డీజీ) అంజనీ కుమార్ బుధవారం తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అలయ ప్రవేశద్వారంలో డీజీని ఆలయ ఏవీఎస్వో రాధాకృష్ణమూర్తి, సూపరింటెండెంట్ ప్రసాద్, తిరుచానూరు ఎస్సై సాయినాథ్ చౌదరి, ఆలయ అర్చకులు సాదరంగా స్వాగతం పలికారు. వేద ఆశీర్వచమండ పంలో ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేశారు. అనంతం అంజనీ కుమార్కు ఆలయాధికారులు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

బిగ్, జనతా క్యాంటీన్‌లలో నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలి: టిటిడి ఈవో

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమలలో శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులకు బిగ్, జనతా క్యాంటీన్లలో నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలని టిటిడి ఈవో జె.శ్యామలరావు కోరారు. టిటిడి పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో గుర్తింపు ఉన్న హెూటళ్ల నిర్వాహకులతో బుధవారం టిటిడి అదనపు ఈవో సి హెచ్ వెంకయ్య చౌదరితో కలిసి ఈవో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఈవో మ్లాట్లాడుతూ, శ్రీవారి దర్శనం కోసం ప్రపంచ వ్యాప్తంగా భక్తులు వస్తుంటారని, వారికి సేవా దృక్పధంతో నాణ్యమైన ఆహార పదార్థాలు, పరిశుభ్రత, లాభాపేక్ష లేకుండా నిర్ధేశించిన ధరలకు అందించాలన్నారు. తిరుమలలో బిగ్, జనతా క్యాంటిన్ల నిర్వహణ కోసం గత నెల 23వ తేదీ నోటిఫిషన్ జారీ చేశారు. సదరు ఈవోఐ సంబంధించిన సందేహాలపై గుర్తింపు ఉన్న హెూటళ్ల నిర్వాహకులు తమ ఆసక్తిని వ్యక్తం చేసేందుకు (ఈఓఐ) ఫ్రీ బిడ్ మీటింగ్ ను టిటిడి ఈవో జె. శ్యామల రావు, టిటిడి అదనపు ఈవో సిహెచ్. వెంకయ్య చౌదరి నిర్వహించారు. తిరుమలలో బిగ్, జనతా హెూటళ్ల నిర్వహణలో నాణ్యత ప్రమాణాలు, పరిశుభ్రత పాటించాలని, లాభాపేక్ష లేకుండా నిర్దేశించిన ధరల ప్రకారం ఆహార పదార్థాలను అందించాలని వారిని ఈవో, అదనపు ఈవో కోరారు. నిర్ధారించిన నియమాలకు లోబడి బిగ్, జనతా క్యాంటిన్ లో కేటాయింపు ఉంటుందని ఈ సందర్భంగా చెప్పారు. ఈ సమావేశంలో బిగ్, జనతా హెూటళ్ల నిర్వహణలో టెండర్ ప్రాసెస్ మరియు తదితర నియమ నిబంధనలను గుర్తింపు, ఆసక్తి ఉన్న హెూటళ్ల నిర్వాహకులు నివృత్తి చేసుకున్నారు. హెూటళ్ల నిర్వాహకులు పలు సందేహాలు వ్యక్తం చేయగా వాటిని టిటిడీ ఈవో, అదనపు ఈవో నివృత్తి చేశారు.ఈ సమావేశంలో అదనపు ఎఫ్.ఏ.ఓ రవి ప్రసాదు, తిరుమల ఎస్టేట్ ఆఫీసర్ కె.వెంకటేశ్వర్లు, ఆసక్తి , గుర్తింపు ఉన్న పలు హెూటళ్ల నిర్వాహకులు పాల్గొన్నారు.

శివయ్య సేవలో రాజ్యసభ సభ్యులు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తిలో వెలసిన పార్వతీ సమేత పరమేశ్వరుని బుధవారం రాజ్యసభ సభ్యులు పాక వెంకట సత్యనారాయణ కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఆలయ అదికారులు, స్థానిక బీజేపే నేతలు ఈయనకు దక్షిణ గోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు కోలా ఆనంద్, కండ్రిగ ఉమ, మేళాగారం సుబ్రహ్మణ్యం రెడ్డి, వేదం కృష్ణయ్య, పూజారి ప్రేమ్ కుమార్ రెడ్డి, తిరుమలశెట్టి నరేష్, ఆర్. హరీష్ రెడ్డి, వెంకటేష్, కుప్ప ప్రసాద్, కోనేటి అయ్యప్ప, రవితేజ, హరి, చిన్న, పవన్, చెంచురెడ్డి, కుమార్, దొర బాబు, గిరిధర్ సాయి, నానీ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి సేవలో శివమణి

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్ : తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని సినీ సంగీత విద్వాంసుడు డ్రమ్స్ శివమణి బుధవారం కుటుంబ సమేతంగా అమ్మవారినీ దర్శించుకున్నారు. వారికి ఆలయం వద్ద ఆలయ సూపరింటెండెంట్ రమేష్, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి వేద ఆశీర్వచన మండపంలో ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేశారు. అనంతరం ఆయనకు ఆలయాధికారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

సార్వత్రిక సమ్మెకు బిఎస్ఎన్ఎల్ మద్దతు

విశాలాంధ్ర - తిరుపతి : అన్ని ట్రేడ్ యూనియన్ల పిలుపుమేరకు సార్వత్రిక సమ్మె జయప్రదం కోసం బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ ముందు బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ మరియు నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయిస్ యూనియన్ ఆల్ ఇండియా రిటైర్డ్ పెన్షన్ వెల్ఫేర్ అసోసియేషన్ మద్దతు ప్రకటించడం జరిగింది ఈ కార్యక్రమమునకు ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కర్లపూడి గోవిందస్వామి హాజరు కావడం జరిగినది ఈ 22వ సార్వత్రిక సమ్మె కార్మికుల సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోట్లుగా విభజించి కార్మికులకు తీరని ద్రోహం చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పే విధంగా కార్మికులందరూ చేయి చేయి కలుపుతూ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని బిఎస్ఎన్ఎల్ నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగస్తులకు మరియు రిటైర్డ్ పెన్షనర్లకు వేజ్ రివిజన్ మరియు పెన్షన్ డివిజన్ ఒకటి ఒకటి 2017 నుండి అమలు కాలేదు వెంటనే అమలు చేయాలని మరియు ఫోర్ జి ఫైవ్ జి వెంటనే ఆచరణలో పెట్టాలని ఇప్పటికే ప్రైవేటు కంపెనీలు అయినా రిలయన్స్ ఎయిర్టెల్ రేట్లు రెండవసారి కూడా పెంచడం జరుగుతుందన్నారు. ఇది సామాన్య ప్రజలకు గొడ్డలి పెట్టి లాంటిది అదే బిఎస్ఎన్ఎల్ సామాన్య ప్రజలకు రీఛార్జిలకు పెంచకుండా సబ్స్క్రైబర్లను అనుగుణంగా సాగుతూ ఉన్నది కావున ఫోర్ జి ఫైవ్‌జి లను వెంటనే అమలు చేయాలని అలాగే మొదటి విఆర్ఎస్‌లో కాళీ అయిన పోస్టులను వెంటనే భక్తి చేయాలని చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమమునకు నేషనల్ ఫెడరేషన్ టెలికం ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి గుర్రప్ప మరియు పెన్షన్ వెల్ఫేర్ అసోసియేషన్ రిటైర్డ్ ఉద్యోగస్తులు సుధాకర్ శ్రీనివాసులు కృష్ణారెడ్డి జగన్ వివి కృష్ణారెడ్డి బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ నుండి వైయస్ రాజు ఆర్విడి ప్రసాద్ ఇంకనూ కార్మికులు ఉద్యోగస్తులు ఉద్యోగ విరమణచేసినరిటైర్డ్ఉద్యోగస్తులుమహిళాకార్మికులుపాల్గొన్నారు

ఏనుగుల దాడుల నివారణకు చర్యలు తీసుకుంటాం

- ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్

విశాలాంధ్ర - చిత్తూరు : రామకుప్పం మండల పరిధిలోని అటవీ సమీప ప్రాంతాలైన ననియాల, రామాపురం తాండ, పంద్యాల మడుగు పీఎంకే తాండ తదితర గ్రామాలకు చెందిన రైతులు సాగు చేసుకుంటున్న పంటలపై రాత్రి సమయంలో ఏనుగుల దాడులను అరికట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు ఈ సందర్భంగా బుధవారం ఏనుగు దాడుల్లో పంటలు నష్టపోయిన రైతులకు చెక్కుల పంపిణీ చేశారు ఏనుగుల దాడిలో నష్టపోయిన 24 మంది రైతులకు గాను లక్ష 98 వేల 9 మందల రూపాయలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏను గులు పంటలపై చొరబడకుండా శాశ్వతమైన సోలార్ కంచెతో పాటు కందకాల కు మరమ్మతులను చేసేందుకు చర్యలు తీసుకుంటా మన్నారు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఆనంద రెడ్డి, మాజీ మండల అధ్య క్షులు, ఆంజనేయ రెడ్డి, మునస్వామి, చిన్ని కృష్ణ ,చలపతి, రామ్మూర్తి,సీతాపతి, మహ్మద్‌రఫీ,,బాలరాజు,అవినాష్,మంజునాథ్ పాల్గొన్నారు.

టీడీపీతోనే అభివృద్ధి సాధ్యం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు మండల పరిధిలోని విందూరు గ్రామంలో సూపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ పర్యటించారు.విందూరు గ్రామం నందు ఇంటింటికి ప్రచారం లో పాల్గొని ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమల గురించి ప్రజలకు వివరించి కరపత్రాలను అందచేశారు.ఉపాధి నిధులతో 10 లక్షల రూపాయలతో నిర్మించిన సి.సి రోడ్ , 5 లక్షల రూపాయలతో నిర్మించిన స్మశాన వాటిక ప్రహరీ గోడను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పంచాయతీ లో ఏమైనా అభివృద్ధి జరిగిందంటే చంద్రబాబు నాయుడు హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప మరే ప్రభుత్వం చేయలేదు అన్నారు.ఎన్టీఆర్భరోసాపింఛన్, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకాల పై ఆరా తీశారు. అన్నదాత సుఖీభవ, ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకంను కూటమి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నెలబల్లి భాస్కర్ రెడ్డి , మట్టం శ్రావణి రెడ్డి, బొమ్మిరెడ్డి పెంచల్‌రెడ్డి,ఏగిరెడ్డిమల్లికార్జురెడ్డి,కార్తీక్‌రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే టీడీపీ ధ్యేయం

- టిడిపి యువనేత మాజీ కౌన్సిలర్ నాగమల్లి దుర్గాప్రసాద్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: ప్రజా సంక్షేమమే టీడీపీ ధ్యేయమని ఆ పార్టీ యువనాయకుడు, మాజీ కౌన్సిలర్ నాగమల్లి దుర్గాప్రసాద్ అన్నారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి సూచనల మేరకు పట్టణంలోని 23వ వార్డు పరిధిలో బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో 204 అన్నా క్యాంటీన్ల ద్వారా రూ.5కే నాణ్యమైన భోజనం అందిస్తున్నారన్నారు. రైతుకు గంటలు ఉచిత విద్యుత్, చేనేతల పవర్ లూమ్స్కు 500 యూనిట్లు, హ్యాండ్ లూమ్సకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్, దీపం పథకం కింద అర్హులైన ప్రతి ఒక్కరికి ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు అందజేస్తున్నట్లు తెలిపారు. తల్లికి వందనం పథకం ద్వారా కుటుంబంలో ఎంతమంది ఉన్నా వారందరికి రూ.15 వేలు చొప్పున అందజేస్తున్నట్లు తెలిపారు. పింఛన్ల పెంపు వంటి వాటిపై వివరించారు. మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సుప్రయాణం కల్పిస్తున్నట్టు వివరించారు. టీడీపీతోనే ప్రజా సంక్షేమం సాధ్యమన్నారు. అనంతరం ప్రజా సమస్యలు తెలుసుకుని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కిషోర్, వినయ్, ప్రతాపరెడ్డి, బాలాజీ, జగపతి, హరి తదితరులు పాల్గొన్నారు. ఇక టీడీపీ పట్టణాధ్యక్షుడు విజయకు మార్ ఆధ్వర్యంలో పట్టణంలోని 17, 27, 35వ వార్డులలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింకి వెళ్లి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కుతా రమేష్. షాకీరాలీ, అర్ముగం, షఫీ తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో ఐఏఎస్ అధికారులు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: జానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని బుధవారం పలువురు ఐఏఎస్ అధికారులు దర్శించుకున్నారు. ఇందులో శ్రీనివాస్ ఆర్ కటికల, ఇషా కలియ, రోహిత్ కక్కర్, తిరుపతి నగర కమిషను ఎన్. మౌర్య ఉన్నారు. ఆలయ అధికారులు వీరికి స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

వైఎస్సార్సీపీ జిల్లా బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్‌గా కమతంపల్లి రమణ

విశాలాంధ్ర - పుంగనూరు: మండలంలో అందరికీ సుపరిచితుడు మండల వైస్ ఎంపీపీ భర్త వైయస్సార్ పార్టీలో సౌమ్యుడు పార్టీ విధేయుడు అయినటువంటి కమతంపల్లి కోమ్మరి రమణను వైఎస్ఆర్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్‌రెడ్డి చిత్తూరు జిల్లా వైయస్సార్ పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షుడిగా నియమించడం జరిగింది. ఆయన నియామకంతో పార్టీ నాయకులు కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేస్తూ ఆయనను ఘనంగా సన్మానించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రమణ మాట్లాడు తూ పార్టీ నాపై పెట్టిన నమ్మకాన్ని మమ్ము చేయకుండా పార్టీ బలోపేతం కోసం బీసీ సోదరులందరినీ ఏకతాటిపైకి తెచ్చి పార్టీ విజయం కోసం కృషి చేస్తానని హామీ ఇస్తున్నాను ముఖ్యంగా నాకు ఈ పదవి రావడానికి సహకరించిన మా పెద్దాయన పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి, అలాగే నియోజవర్గ స్థాయిలో ఈ పదవి రావడానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

అభివృద్ధి నిరోధకుడు మోదీ, సంపద సృష్టికర్తల పట్ల అలసత్వం తగదు

సార్వత్రిక సమ్మె సందర్భంగా వక్తల ఉద్ఘాటన

సూళ్లూరుపేటలో ఏఐటీయూసీ,సిఐటియు నాయకత్వంలో భారీ ర్యాలీ మానవహార ప్రదర్శన

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : 29వ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా సూళ్లూరుపేటలో ఏఐటీయూసీ, సిఐటియు ఆధ్వ ర్యంలో పురవీధుల గుండా ప్రదర్శన నిర్వహించి అనంతరం బస్టాం డ్ సెంటర్ వద్ద మానవహర ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరాములు, సిఐటియు జిల్లా నాయకులు వందవాసి నాగరాజు, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి నాగేంద్ర బాబు అంగన్వాడి యూనియన్ కార్యదర్శి హైమావతి తదితరులు మీడియాతో మాట్లాడారు.దేశంలో సంపద సృష్టికర్తలైన కార్మికుల పట్ల మోదీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తుందని పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాయడం ద్వారా కార్మిక వర్గానికి తీరని అన్యాయం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోట్లుగా కుదించి కార్మికులకు న్యాయం చేయబోతున్నారో చెప్పాలని వారి డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేయడం ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలను మరింత క్షీణింపచేయడానికి ప్రభుత్వాలు నడుంబిగించాయని, ఇటువంటి కార్మిక వ్యతిరేక విధానాలను కార్మిక వర్గం చూస్తూ ఊరుకోదని తన పోరాటాల ద్వారా నిరంకుశ ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఆశ అంగన్వాడీ లాంటి స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. గ్రామీణ వ్యవసాయ కార్మికుల మొదలుకొని పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు ఉద్యోగ సంఘాలు అందరూ ఈ సమ్మెలో స్వచ్ఛందంగా పాల్గొ న్నారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా కన్వీనర్ సుధాకర్ రెడ్డి నియోజకవర్గ ఎఐటి యుసి అధ్యక్షులు రమణయ్య గౌరవ అధక్షులు శ్రీనివాసులు సిఐటి యు మండల కార్యదర్శి లక్ష్మయ్య చంద్రశేఖర్ రెడ్డి పద్మనాభయ్య ఏఐటీయూసీ నాయకులు బాలు నాగరాజు బాబు అహ్మద్ భాష సిపిఎం నాయకులు అల్లయ్య మునెయ్య తదితరులు పాల్గొన్నారు.

మెప్మా రిసోర్స్ పర్సన్లకు ట్యాబ్‌లు పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు మెప్మా లో పని చేస్తున్న 77 మంది రిసోర్స్ పర్సనల్ కు గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ చేతుల మీదుగా 32,999 విలువ గల ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .గత ప్రభుత్వం ఆర్. పి లను ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి మార్పు చేసే వారు అని తెలిపారు.వారి సమస్యలను గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. ప్రతి ప్రభుత్వ పథకం అర్హులకు అందచేయాల్సిన బాధ్యత ఆర్.పి ల పై ఉందన్నారు. అనంతరం మెప్మా ఆర్పీల ఉద్యోగ పరిమితి మూడు సంవత్సరాల తొలగింపు ను రద్దు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో మెప్మా ఆర్పీలు గూడూరు టవర్ క్లాక్ సెంటర్ వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మరియు ఎమ్మెల్యే సునీల్ కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో పురపా లక కమిషనర్ వెంకటేశ్వర్లు ,మెప్మా సిటీ మిషన్ మేనేజర్ పెంచలయ్య , సి.ఓ చందన , ఉషా , పట్టణ సమాఖ్య అధ్యక్షులు సులోచనమ్మ , టి. ఎల్. ఎఫ్. ఆర్.పి లు లక్ష్మీ, సుమతి , సుజాత , తదితరులు పాల్గొన్నారు.

న్యాయశాస్త్రంలో కీచగారి శ్రావణికి డాక్టరేట్

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీ పద్మావతీ మహిళా విశ్వవిద్యాలయం న్యాయశాస్త్రంలో పరిశోధక విద్యార్థిని కీచగారి శ్రావణికి డాక్టరేట్ లభించింది. ఈ మేరకు యూనివర్సిటీ డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ తెలిపారు. న్యాయశాస్త్ర విభాగం ప్రొఫెసర్ (ఆచార్యులు) డి.సీతా కుమారి మార్గదర్శక త్వంలో "పబ్లిక్ హెల్త్ అండ్ ద లా ఇన్ ఇండియా.. ప్రాబ్లమ్స్ అండ్ పర్స్ పెక్టివ్స్" (భారతదేశంలో ప్రజారోగ్యానికి సంబంధించిన చట్టాలు, సమస్యలు, దృక్కోణం) అనే అంశంపై కీచగారి శ్రావణి తన పరిశోధన గ్రంథాన్ని సమర్పించారు. ప్రభుత్వాలు మరియు ప్రజలు కలిసికట్టుగా పనిచేస్తే, ఆరోగ్య కరమైన మరియు సురక్షితమైన సమాజాన్ని నిర్మించవచ్చని సూచించారు. పారిశుధ్యం - పరిశుభ్రత, అంటువ్యాధుల నియంత్రణ, ఆహార భద్రత, జనన మరణాల నమోదు, చట్టాల అమలు, ప్రజల అవగాహన వంటి తదితర అంశాలను కె.శ్రావణి తన పరిశోధన గ్రంథంలో కులం కుశంగా విశదీకరించారు.

కార్మికులపై ఒత్తిడి తెచ్చే 10 గంటల పని విధానాన్ని

ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర - సత్యవేడు: కార్మికులపై ఒత్తిడి తెచ్చే 10 పని విధానాన్ని ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మెలుగు రమేష్ డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో పలువురు కార్మికులు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలన్నారు.ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లుగా కుదించి కార్మికుల జీవనాన్ని స్తంభింప చేస్తున్నట్టు ఆరోపించారు.స్థానికంగా గ్రీన్ అంబాసిడర్ పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్ జీతాలు, ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు నెలనెలా జీతాలు,పిఎఫ్ ఈఎస్ఐ సక్రమంగా చెల్లించాలన్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘ సంక్షేమ బోర్డును పునరుద్దించాలి అని ఆయన స్పష్టం చేశారు.సత్యవేడు ప్రాంతంలోని శ్రీసిటీ ఇతరత్రా పారిశ్రామిక వాడలో పనిచేస్తున్న కార్మికులకు పనికి తగ్గ వేతనం, ఉద్యోగ,వ్యక్తిగత భద్రత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.8 గంటల పని విధానాన్ని కొనసాగించాలని పేర్కొన్నారు.ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించి రోజుకి 600 రూపాయల వేతనం చెల్లించాల మార్పులు చేయాలన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయొద్దని ఇదివరకే పలు మార్లు కార్మికులు తమ హక్కుల కోసం పోరాటాలు చేపడుతున్నప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక సమస్యలను పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం తగద న్నారు. అంతకుమునుపు స్థానిక తహసిల్దార్ కార్యాలయం నుంచి అంగన్వాడి కార్యకర్తలు,హెల్పర్లు,ఆశా వర్కర్లు, భవన నిర్మాణ కార్మికులతో కలిసి బయలుదేరిన ర్యాలీ శ్రీకాళహస్తి బస్టాండ్ వరకు కొనసాగింది. మార్గమధ్యలో గాంధీ విగ్రహం వద్ద రోడ్డుపై బైఠా యించి రాస్తారోకో నిర్వహించడంతో కొంతసేపు ట్రాఫిక్ స్తంభించిపో యాయి.సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై రామస్వామి తమ సిబ్బందితో సంఘటన స్థలం చేరుకుని ఆధరణకా రులకు సద్ది చెప్పి పంపడంతో ట్రాఫిక్ క్లియర్ అయ్యాయి.ఈ కార్యక్ర మంలో యువజన నాయకులు మురళి,మునస్వామి, నిర్మల,తిరుమలరెడ్డి, పలని పాల్గొన్నారు.

కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలి

విశాలాంధ్ర-పుంగనూరు: దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సిపిఐ పార్టీ నాయకులు రామ్మూర్తి వెంకటరమణారెడ్డి ప్రజా సంఘాలతో కలిసి బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ నందు కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని కోరుతూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఉన్న కార్మిక చట్టాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రద్దు చేసి కొత్త చట్టాలని తీసుకురావడం ద్వారా అదాని, అంబానీలకు ఉపయోగపండే విధంగా ఉన్నాయేగాని కార్మికులకు ఒరిగిందేమీ లేదన్నారు. కావున చట్టాలను పునరుద్ధరించి కార్మికులను అనుకూల చట్టాలను చేయాలన్నారు. ఈ కార్యక్రమంలోప్రజాసంఘాల నాయకులు టీ.సురేష్ పి.సుధాకర్ పి కుమార్ ఆర్ రమణ బాలాజీ టి.వెంకటేశు ఆర్ హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

రోగులకు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య సంస్థ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లచే రోగులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరిగినది. నెలకు ఒకసారి సంబంధిత పంచాయతీలలో ఈ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు వెళ్లి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి గర్భిణీలకు రోగులకు మందులు ఇవ్వడం జరిగిందని వారు తెలియజేశారు. 108 104 వంటి ఆరోగ్య సంబంధిత సేవలను కూడా కేంద్ర ప్రభుత్వ జాబితాలోకి వస్తుందని, వీటిని ప్రతి ఒక్కరు సద్వినియోగపరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన కేంద్ర ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లలిత, మౌనిక, లీలావతి మరియు మండల కేంద్ర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. ఈరోజు వచ్చినటువంటి గర్భిణీలకు రోగులకు మహతి ఫౌండేషన్ వారు భోజన వసతిని కల్పించి హెల్త్ ఎడ్యుకేటర్లచే గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తినవలసిన ఆరోగ్య పౌష్టిక ఆహారం గురించి తెలియజేశారు.

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆర్.టి.ఐ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా మల్లారపు శ్రీరాములు



విశాలాంధ్ర-తిరుపతి రూరల్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆర్.టి.ఐ విభాగం ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులుగా మల్లారపు శ్రీరాములు నియమితులయ్యారు. తిరుపతి రూరల్ మండలం పుదిపట్ల గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు మల్లారపు శ్రీరాములుకు జిల్లా పార్టీకి అనుబంధ విభాగమైన ఆర్.టి.ఐ విభాగం ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించారు. రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆశీస్సులతో చంద్రగిరి నియోజక వర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సిఫార్సు మేరకు ఆయనను ఆర్.టి.ఐ విభాగం ప్రధాన కార్యదర్శిగా అవకాశం దక్కింది. తనపై ఎంతో నమ్మకంతో పార్టీలో కీలక పదవిని అప్పగించిన తమ నాయకుడు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చెవిరెడ్డి మోహిత్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలుపుతూ తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ పురోభివృద్ధికి పనిచేస్తానని మల్లారపు శ్రీరాములు స్పష్టం చేశారు.

13న త్యాగరాజ ఆరాధనోత్సవం

విశాలాంధ్ర-పలమనేరు: ఈనెల 13వ తేదీ ఆదివారం తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి కళామందిరంలో జాయినింగ్ ది డాట్స్ ఫౌండేషన్ వారి సహకారంతో త్యాగరాజ ఆరాధన ఉత్సవం నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు పి తులసినాథం నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. ప్రముఖ విద్వాంసులు సాయి తేజస్ చంద్రశేఖర్ (గానం) అర్జున్ దినకర్ (వయోలిన్) జి.ఎస్. నాగరాజు (మృదంగం) సుమనా చంద్రశేఖర్(ఘటం) సంగీత కచేరి నిర్వహిస్తారన్నారు. ఉదయం 10 గంటలనుండి ఒంటి గంట వరకు కార్యక్రమం ఉంటుందన్నారు. ఔత్సాహికులందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

కార్మిక హక్కుల పరిరక్షణకై కదిలిన కార్మిక వర్గం

విశాలాంధ్ర-గూడూరు: కార్మిక హక్కుల పరిరక్షణకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై సమర శంఖం పూరించి 22వ సార్వత్రిక సమ్మెను విజయవంతం చేశారని, 16 డిమాండ్లతో ఈ సార్వత్రిక సమ్మె జరిగిందని గతంలో జరిగిన 21 సార్వత్రిక సమ్మెలు ఒక ఎత్తు బుధవారం జరిగిన సార్వత్రిక సమ్మె మరో ఎత్తని ఏఐటీయుసి జిల్లా అధ్యక్షులు ఎన్.చంద్రశేఖర్ రెడ్డి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుల్లయ్య అన్నారు. గూడూరు పట్టణంలోని అశోక్ నగర్ ప్రాంతంలోని వాటర్ ట్యాంక్ నుండి ప్రదర్శనగా రైల్వే స్టేషన్ మీదుగా టవర్ క్లాక్ వద్ద వరకు ప్రదర్శన సాగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుల్లయ్యలు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, ఎనిమిది గంటల పని విధానం కొనసాగించాలని, స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం తిరిగి పునరుద్ధరించాలని, కార్మిక సంఘాల ఐక్యత వర్ధిల్లాలని కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని పెద్ద ఎత్తున నినాదాలతో గూడూరు పట్టణం మార్మోగింది. ప్రదర్శన అనంతరం టవర్ క్లాక్ వద్ద రాస్తారోకో, మానవ హారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మరియు సిఐటియు నాయకులు అనుబంధ సంఘాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సమ్మెకు మద్దతుగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి శశి కుమార్ మద్దతు తెలిపారు. ఈ సమ్మెలో ఏ.ఐ.టి.యు.సి నియోజకవర్గ కార్యదర్శి నారాయణ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు సి.వి.ఆర్ కుమార్, సీపీఐ చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్, సునీల్, భాస్కర్, రాఘవయ్య, యాకోబు, రిజ్వాన్, వెంకట కృష్ణ, భాస్కర్, వెంకటాద్రి, వెంకటయ్య, వెంకటేశ్వర్లు, రాజా, రత్నయ్య, నరసింహులు శెట్టి, దీపు, సిఐటియు నాయకులు జోగి శివకుమార్, బి.వి.రమణయ్య, సీనయ్య, చంద్రయ్య, పుట్ట శంకరయ్య, ప్రభావతి, ముత్యాలయ్య ప్రసాద్, శంకరయ్య, గుర్రం రమణయ్య, అడపాల ప్రసాద్, ఏఐటియుసి, సిఐటియు అనుబంధ సంఘాలు ఆటో యూనియన్ ఆశా వర్కర్స్ అంగన్వాడి వర్కర్స్ మునిసిపల్ కార్మికులు భవన నిర్మాణ కార్మికులు టాక్సీ వర్కర్స్, వీధి వర్తక, వ్యాపార సంఘం కార్మికులు పాల్గొన్నారు.

మహిళ ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు బాధాకరం

విశాలాంధ్ర-గూడూరు: కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మీద అసభ్యకర వాఖ్యలు చేసిన నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిని వెంటనే అరెస్టు చెయ్యాలనీ తిరుపతి పార్ల మెంట్ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి పేర్కొన్నారు. బుధవారం గూడూరు పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో తెలుగు మహిళ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూసమాజానికి మంచి చేస్తూ, సేవా కార్యక్రమాలతో ముందుకు వెళ్తున్న వేమిరెడ్డి కుటుంబం పై నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి అసభ్య పదజాలాలతో వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. ప్రజా ప్రతినిధులుగా ఇలాంటి భాష ఎవరన్నా వాడుతారా, దేవతలా పూజించాల్సిన మహిళల పై అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరం అన్నారు. మహిళల వ్యక్తిత్వాన్ని కించపరిచేలా మాట్లాడడం వైకాపా నాయకుల డీఎన్ఏలో ఉంది, ఆ పార్టీ నాయకుడు జగన్ మోహన్ రెడ్డి దగ్గర నుండి నేడు ప్రసన్నకుమార్ రెడ్డి దాకా ఇదే తీరు అని విమర్శించారు. రాజకీయాల్లో విమర్శలు ప్రతి విమర్శలు సహజం, వ్యక్తిగత విషయాల్లోకి వెళ్లి అసభ్య పదజాలాలు వాడడం వైసిపి నేతలకే చెల్లుతుందన్నారు. ఇకనైనా వైసిపి నాయకులు మహిళలను గౌరవించాలని సూచించారు. కార్యక్రమంలో లీలావతి, రూరల్ అధ్యక్షురాలు మల్లి. శ్యామల, కల్పన, సుబ్బమ్మ, విజయమ్మ, అంకమ్మ పాల్గొన్నారు.

తెలుగు గంగ నీటితో చెరువులకు జలకళ

విశాలాంధ్ర-తడ: తెలుగు గంగ కాలువ నుండి నీటిని విడుదల చేయడంతో తడ మండలంలోని చెరువులు జలకళ ను సంతరించుకున్నాయి. తెలుగు సత్యవేడు మండలం కాపుకండ్రిగ రెగ్యులేటర్ నుండి తడ మండల పరిధిలోని మాంబట్టు, వెండ్లూరు పాడు, కాదలూరు చెరువులకు నీటిని మళ్లించారు. దీంతో సుమారు 1500 ఎకరాల ఆయకట్టుకు నీటి కొరత తీరుతుందని రైతులు హర్షం వ్యక్తం చేశారు. రబీ సీజన్లో వ్యవసాయ దారులకు ఈ నీటి విడుదలతో రైతుల కష్టాలు తిరనున్నాయి. వర్షాలు ఆలస్యంగా కురిసిన నారుమళ్ళకు సిద్ధం చేసుకునేందుకు ఇబ్బంది లేకుండా చెరువులకు నీరు నిల్వవుంటాయి దీంతో వ్యవసాయానికి ఎలాంటి ఆటంకం ఉండదని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

తిరుపతిరూరల్‌లో సుపరిపాలనకు తొలి అడుగు ప్రారంభం

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుపతిరూరల్ మండలం ఉమ్మడి మంగళం పంచాయతీ పరిధిలోని నారా చంద్రబాబు నాయుడు కాలనీలో ఎమ్మెల్యే పులివర్తి నాని "సుపరిపాలనకు తొలి అడుగు" కార్యక్రమాన్ని ప్రారంభించారు. కాలనీకి వచ్చిన ఎమ్మెల్యేకు మహిళలు కర్పూర హారతులు పుట్టి ఘన స్వాగతం పలికారు. అనంతరం బాలగంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. సూపర్ సిక్స్ పథకాలతో పాటు మండల అభివృద్ధి పనులపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పాల్గొన్నారు.

గర్భిణులకు పౌష్టికాహారం పంపిణి

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రవి హెూమ్ నీడ్స్ అధినేత రవికుమార్ దాతృత్వంలో ఆసుపత్రికి వచ్చిన నిరుపేద గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారాన్ని ముఖ్య అతిథి డాక్టర్ షరీనా చేతుల మీదుగా పంపిణీ చేయడమైనది. ఈ సందర్భంగా డాక్టర్ షరీనా మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక వారు గత 11 సంవత్సరముల నుండి నిరంతరాయంగా మా ఆసుపత్రికి వచ్చే పేద గర్భిణీ స్త్రీలకు భోజనాలు పంపిణీ చేస్తున్నారని, కోవిడ్ టైంలో కూడా 120 ఆక్సిజన్ సిలిండర్లు ఇచ్చారని బ్లడ్ డొనేషన్ క్యాంప్ కూడా పెట్టారని మా ఆసుపత్రి సిబ్బందికి ప్రొవిజన్స్ కూడా పంపిణీ చేశారని ఇన్ని కార్యక్రమాలు చేస్తున్న జే.వి.వి సభ్యులందరికీ మా ఆసుపత్రి సిబ్బంది తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని చెప్పారు. గర్భిణీ స్త్రీలు కూడా ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకొని మంచి ఆరోగ్య కరమైన బిడ్డకు జన్మనియాలని కోరారు. ఈ కార్యక్రమంలో జే.వి.వి. అధ్యక్షులు వేగూరు రాజేంద్రప్రసాద్, నాగరాజు, చెంచు నారాయణ, పురుషోత్తమ రావు, సుబ్బారావు, రజనీకాంత్, ఇబ్రహీం, సురేష్, అరుణ్ కుమార్, సాయి పాల్గొన్నారు.

మామిడి రైతుల కష్టాలపై జగన్ దృష్టి

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: మామిడి రైతుల కష్టాలు తెలుసుకునేందుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా చంద్రగిరి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలీసుల నిరోధాన్ని లెక్కచేయకుండా ముందుకు దూసుకుపోయారు. మల్లం చంద్రమౌళి రెడ్డి, కరిముల వల్లి, కట్టమంచి శెల్వం, రాజేంద్ర, సుబ్బయ్య, తదితర నాయకులు తీవ్ర ఉత్తేజంతో రైతులకు మద్దతుగా నిలిచారు. ప్రజా సమస్యల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యంపై వారు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, పోలీసు బారికేడ్లను దాటి జగన్‌ను కలుసుకునేందుకు ప్రయత్నించారు. ఈ సందర్భంలో రైతులు వ్యక్తపరుస్తున్న బాధలు, ధరల పతనం, సరైన కొనుగోలు లేకపోవడం వంటి అంశాలపై నాయకులు అధికారులకు ధ్వజమెత్తారు. రైతులకు భరోసా కలిగించేలా తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

డైట్‌లో ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం

విశాలాంధ్ర-కార్వేటినగరం: డైట్ ప్రిన్సిపల్ బి.వరలక్ష్మి ఆధ్వర్యంలో డైట్ కళాశాల నందు జిల్లా స్థాయి పోటీలు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు జరిగాయి. డ్రాయింగ్ లో విజేతలు పావని జడ్పీహెచ్ఎస్, కత్తెరపల్లి రామకృష్ణ జడ్పీహెచ్ఎస్ కే.వి.బి పురం, మనోజ్ కుమార్, వరదప్ప నాయుడు మున్సిపల్ హై స్కూల్, చిత్తూరువ్యాసరచన పోటీలు విజేతలు, నవ్య, జడ్పీహెచ్ఎస్ గేటు పుత్తూరు, శశిర జడ్పీహెచ్ఎస్ కత్తెర పల్లె రిషిత జడ్పీహెచ్ఎస్ అత్తూరు, ప్రోత్సాహక బహుమతి లాస్య జడ్పీహెచ్ఎస్, చిత్తూరు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, శిక్షణ ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

మల్లంగుంట సింగిల్ విండో చైర్మన్‌గా మధు శేఖర్

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: చంద్రగిరి నియోజకవర్గం తిరుపతి రూరల్ మండల పరిధిలోని మల్లంగుంట సింగిల్ విండో చైర్మన్‌గా చెరుకూరి మధు శేఖర్, సభ్యులుగా మోహన్ రెడ్డి, చిరంజీవి నియమితులయ్యారు. ఈ సందర్భంగా బుధవారం వారు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి, తమకు ఈ అవకాశం కల్పించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి మల్లంగుంట సింగిల్ విండో ద్వారా నిష్పక్షపాతంగా సహాయ సహకారాలు అందించాలన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి, వ్యవసాయ రంగానికి ప్రోత్సాహం కలిగించేలా పనిచేయాలని సూచించారు. చైర్మన్ మధు శేఖర్ మాట్లాడుతూ, "మాకు ఈ బాధ్యతను అప్పగించిన ఎమ్మెల్యే పులివర్తి నానికి ధన్యవాదాలు తెలిపారు. మా సేవలు రైతులందరికీ అందుబాటులో ఉంటాయని, రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

అంగన్వాడీలచే రాస్తారోకో ధర్నా

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల కేంద్రంలోని చెక్ పోస్ట్ నాలుగు రోడ్ల కూడలిలో బైరెడ్డిపల్లి మండల అంగన్వాడీ కార్యకర్తలు ధర్నా రాస్తారోకో నిర్వహించారు. సచివాలయం నుండి ర్యాలీగా బయలుదేరి చెక్ పోస్ట్ నాలుగు రోడ్ల కూడలియందు రాస్తారోకో నిర్వహించి మానవహారంగా నిలబడి తమ నిరసన లను తెలియజేశారు. తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనాన్ని కల్పించాలని, బాల సంజీవిని యాప్,పోషణ ట్రాక్ యాప్ లను కలిపి ఒకే యాప్ గా చేయాలని నినాదాలు చేస్తూ తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా జాతీయ రహదారిపై వాహనాలకు అంతరాయం కలిగినది. పోలీసువారి చొరవతో నిరసనను విరమించడం జరిగినది. అనంతరం అంగన్వాడి కార్యకర్తలు మండల తహసిల్దార్ కార్యాలయం బయలుదేరి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యదర్శి వెంకటరత్నమ్మ, శకుంతల, ప్రభావతి పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మె విజయవంతం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ కార్మిక సంఘాల పిలుపు మేరకు బుధవారం చేపట్టిన సార్వత్రిక సమ్మె శ్రీకాళహస్తిలో విజయవంతమైంది. ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐఎఫ్టీయూ అనుబంధ సంఘాల నుంచి వందలాదిమంది కార్మికులు, కర్షకులు రోడ్లపైకి వచ్చి మోడీకి వ్యతిరేకంగా నినదించారు. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలంటూ కదం తొక్కారు. స్థానిక పంచాయతీ రాజ్ అతిథి గృహం నుంచి ప్రారంభమైన ర్యాలీ అంబేద్కర్ సర్కిల్ వరకు కొనసాగింది. మోదీ పాలనలో కార్మిక, కర్షక వర్గం పెను ప్రమాదంలో పడిందని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.మురళి, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం, ఐఎఫ్టీయూ జిల్లా నాయకురాలు గుడ్లూరు భారతి సంయుక్తంగా విమర్శించారు. కార్మికులను కట్టు బానిసలను చేసి కార్పొరేట్లకు ఊడిగం చేయించేలా నాలుగు లేబర్ కోడ్లు ఉన్నాయని ధ్వజమెత్తారు. పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించి, కనీస వేతన చట్టాలను అమలు చేయకుంటే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మోదీ పాలనకు కార్మికులు ఘోరీ కడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు మల్లికార్జున్, కార్తీక్, జనమాల గురవయ్య, కత్తి రవి, వైయస్ మణి రెడ్డి గోపి, పాండు, మురళి, సెల్వ, సీఐటీయూ నాయకులు పెనగడం గురవయ్య, గంధం మణి, వెంకటేష్, వేణు, రేవతి, భారతి, వాణి, రాపూరు సుబ్రమణ్యం, ఐఎఫ్టీయూ నాయకులు జాకీర్, ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు సంక్రాంతి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

బాల్ బ్యాడ్మింటన్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి క్రీడా పరికరాలు పంపిణీ

విశాలాంధ్ర-తడ: స్టేట్ లెవెల్ బాల్ బ్యాడ్మింటన్ ఆటల పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన తడ బాలికోన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న తేజశ్రీ విద్యార్థినికి సూళ్లూరుపేట కు చెందిన ఆచార్య భరద్వాజ సేవాసమితి వారు బుధవారం క్రీడా పరికరాలను పంపిణీ చేశారు. బాల్ బ్యాడ్మింటన్ స్టేట్ లెవెల్ ఆటల పోటీలలో అన్నమయ్య జిల్లా మొలకలచెరువు పాఠశాల విద్యార్థులతో పోటీపడి రాష్ట్రస్థాయిలో మూడవ స్థానం సాధించిన విద్యార్థిని చిరంజీవి గుర్రపు తేజశ్రీ జాతీయస్థాయిలో ప్రావీణ్యత సాధించేందుకు విద్యార్థిని ప్రోత్సహించేందుకు బాల్ బ్యాడ్మింటన్ లో సాధన చేసేందుకు అవసరమైన 13 వేల రూపాయల విలువగల క్రీడాసామగ్రిని అందించారు. ఈ పాఠశాలలో చదువుతున్న ఎస్.శ్రీదేవి, పి.శృతి, టీ.మౌనిక, టీ.కీర్తి మరియు ఎం.అక్షిత అనే విద్యార్థినులు కూడా డిస్ట్రిక్ట్ లెవెల్‌లో ఆడటం జరిగిందని, వీరందరూ ఇంకా ఉన్నత స్థానాలు సంపాదించాలని ఆచార్య భరద్వాజ సేవా సంస్థ వారి ఆకాంక్ష. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్, ఉపాధ్యాయిని సునీత, ఉపాధ్యాయులు మరియు ఆచార్య భరద్వాజ సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

వ్యతిరేక దిశలో వాహనాలు నడిపితే కఠిన చర్యలు

-ఎంవీఐ దామోదర్ నాయుడు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జాతీయ రహదారిపై వ్యతిరేక దిశలో వాహనాలు నడిపితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని శ్రీకాళ హస్తి మోటారు వాహనాల తనిఖీ అధికారి దామోదర్ నాయుడు హెచ్చరించారు. ఏర్పేడు సమీపంలోని మేర్లపాక టోల్ ప్లాజా వద్ద వ్యతిరేక దిశలో వాహనాలు నడుపుతుండటంతో బుధవారం ఆయన తనిఖీలు నిర్వహించారు. మూడు ఆర్టీసీ బస్సులు, ఒక కంపెనీకి చెందిన బస్సు టోల్ గేటు నుంచి ఏర్పేడుకు హైవే నందు వ్యతిరేక దిశలో వెళ్తున్నట్లు గుర్తించారు. వారికి రూ.8వేలు జరిమానా విధించారు. ఈ తనిఖీలలో ముఖ్యంగా ఆటోలు, ద్విచక్ర వాహన దారులు, బస్సులు టోల్ గేట్ నుంచి ఏర్పేడుకు వ్యతిరేక దిశలో వెళ్తున్నట్లు గమనించారు. ఈ సందర్భంగా దామోదర్ నాయుడు మాట్లాడుతూ.. హైవే నందు ఎవరు కూడా వ్యతిరేక దిశలో వెళ్లకూడదన్నారు. హైవేలో వచ్చే వాహనాలు చాలా వేగంగా వస్తుంటాయని... ఈ కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. వాహనదారులందరూ ఇది గమనించి కొద్దిగా దూరమైన సరే తిరిగి వెళ్లాలని ఆయన సూచించారు. అలా చేయకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

ఆయిల్‌పాం సాగుతో లాభాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఆయిల్‌పాం సాగులో లాభాలు గడించవచ్చని 3ఎఫ్ ఆయిల్‌ఫాం ప్రైవేటు లిమిటెడ్ మేనేజరు విజయప్రసాద్, జోనల్‌మేనేజరు వెంకట మురళి అన్నారు. తొట్టంబేడు మండలం శివనాథంపురంలో 3ఎఫ్ ఆయిల్‌ఫాం ప్రైవేటు లిమిటెడ్ వారు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయిల్‌ఫాం సాగుతో రైతులలకు స్థిర ఆదాయం ఉంటుందన్నారు. అంతే కాకుండా ప్రభుత్వం కూడా చేయూతనందిస్తోందని తెలిపారు. పర్యావరణ అవాంతరాలు కారణంగా రైతులు ప్రత్యామ్నా పంటలపై దృష్టి సారిస్తున్నారని ఇలాంటి తరుణంలో పామాయిల్ వాణిజ్య పంటగా రైతులకు దీర్ఘకాలిక ఆదాయాన్ని అందిస్తుందన్నారు. పామాయిల్ సాగును ప్రోత్సహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక రాయితీలను ఇస్తోందన్నారు. ఎకరాకు సగటున 10 టన్నుల దిగుబడి వస్తుందని చెప్పారు. ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం టన్నుకు 17వేలు లభిస్తోందన్నారు. ఈ పంట ద్వారా 25 నుంచి 30 సంవత్సరాల వరకు ప్రతి యేడాది ఆదాయం పొందవచ్చన్నారు. అంతర్ పంటలనుగా పసుపు, మినుము, మొక్కజొన్నో, కంద, గుమ్మడి వంటి పంటలను సాగుచేయవచ్చని చెప్పారు. రైతులు పామాయిల్ సాగు చేసి ఆదాయం పొందాలని కోరారు. మండలంలో మొదట పామాయిల్‌సాగు చేస్తున్న విజయశ్రీ మాట్లాడుతూ తాను గతంలో వేరే పంటలు వేసి నష్టపోయానని పామాయిల్ సాగుపై అవగాహన పెంచుకుని ఈ యేడు సాగు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పంట సాగులో ఎలాంటి సమస్యలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజామాణిక్యం, ఎంపీటీసీ మోహన్‌నాయుడు, రవీంద్ర నాయుడు,ఉద్యానశాఖ అధికారి పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెలో కార్మిక, కర్షక సంఘాలు

విశాలాంధ్ర-వి.కోట: దేశ వ్యాప్తంగా బుధవారం చేపట్టిన సార్వత్రిక సమ్మెలో భాగంగా మండలంలోని కార్మిక, కర్షక సంఘాలు పాల్గొన్నాయి. ఏఐటియుసి, సిఐటియు, ఐఎఫ్ టియుసి తదితర సంఘాల, అనుబంధ నాయకులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల పై విరుచుకుపడ్డారు. తాము ఎదుర్కొంటున్న సమస్యల పై గళం విప్పారు. ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పంచాయితీలలో కాంట్రాక్టు కార్మికుల పద్ధతి తొలగించాలని సమాన పనికి సమాన జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు పని ఒత్తిడి తగ్గించాలని అలాగే అంగన్వాడీలకు జీతం రూ, 26 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా అంగన్వాడి కార్యకర్తలకు అప్పగించిన ఫేస్ క్యాప్చర్ పనులపై ఎంత తిరుగుతున్నా ప్రజలు సమయానికి అందుబాటు ఉండటం లేదని ఆవేదన చెందుతున్నారు. మిని అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్వాడీ కేంద్రాలుగా మార్చారని అయితే ఇంకా పూర్తి స్థాయి జీవో విడుదల చేయలేదని తెలిపిన కార్యకర్తలు జీవోను విడుదల చేయాలని కోరారు. పై డిమాండ్ల తో నినాదాలు చేస్తూ స్థానిక తహశీల్దారు కార్యాలయం ఎదుట బైఠాయించారు. అనంతరం డిమాండ్లు తో కూడిన వినతి పత్రాన్ని స్థానిక డిప్యూటీ తహసీల్దార్ కు అందజేశారు. కార్యక్రమంలో సుజాత, శోభ, రుక్మిణి, సుశీల, జ్యోతి, ఉమసుజాత, అనిత, శ్యామల, నాగరత్నమ్మ, నాగభూషణమ్మ, గోవిందప్ప తదితరులు పాల్గొన్నారు.

సింగిల్ విండో చైర్మన్‌గా నాగరాజు నాయుడు



విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల సింగల్ విండో అధ్యక్షుడిగా నాగరాజు నాయుడు ఎన్నికవ్వడం జరిగినది. డైరెక్టర్లు గా దివాకర్ రెడ్డి, విశ్వనాథ్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బిఎం కిషోర్‌ని ఆమె సతీమణి రాధా కిషోర్‌ని ఎన్నికైన త్రిసభ్య కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల వేసి శాలువను కప్పి సన్మానించడం జరిగినది.

భోజన విరామ సమయంలో విద్యుత్ ఉద్యోగుల ధర్నా

విశాలాంధ్ర-తిరుపతి: విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఎన్.సి.సి.ఓ ఈ.ఈ.ఈ ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం మధ్యాహ్నం భోజనం విరామ సమయంలో విద్యుత్ జే.ఏ.సీ, ఇంజనీర్ల సంఘం ఆధ్వర్యంలో ఏ.పీ. ఎస్పీ.డీ.సీ.ఎల్ డిస్కమ్ ప్రధాన కార్యాలయం గేటు ముందర ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఏ.పీ. ఎస్పీ.డీ.సీ.ఎల్ జే.ఏ.సీ. చైర్మన్. వి.దేవేందర్ రెడ్డి, రాష్ట్ర విద్యుత్ జే.ఏ.సీ. కన్వీనర్ రాఘవరెడ్డి, ఏ.పీ .ఎస్పీ.డీ.సీ.ఎల్ ఇంజనీర్ల సంఘం జనరల్ సెక్రెటరీ పి.బాలాజీ, మాట్లాడుతూ విద్యుత్ రంగ ము ప్రైవేటీకరణవెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. బకాయి పడిన కరువు భత్యం వెంటనే విడుదల చేయాలని కోరారు. ఎనర్జీ అసిస్టెంట్లకు విద్యుత్ సంస్థలోని పాత రెగ్యులరైజేషన్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వారికి పాత రెగ్యులరైజేషన్ ప్రకారం పదోన్నతి కల్పించాలని తెలియజేశారు. విద్యుత్ ప్రైవేట్ కరణ వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ చట్ట సవరణ బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని తెలిపారు. పెరిగిన పనిభారానికి అనుగుణంగా అదనపు పోస్టులను వెంటనే మంజూరు చేయాలని కోరారు. అలాగే క్షేత్రస్థాయి లో ఖాళీగా ఉన్న అన్ని ప్రారంభ స్థాయి పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఒకటి రెండు 1999 నుండి తేదీల మధ్య నియమించబడిన విద్యుత్తు ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని కోరారు. ఔట్సోర్సింగ్ సేవల సిబ్బంది సర్వీసులను క్రమబద్ధీకరించాలన్నారు. అవుట్సోర్సింగ్ సిబ్బందిని విద్యుత్ సంస్థలో విలీనం చేసి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్నారు. నిబంధనల మేరకు పెన్షన్ ట్రస్టులో నిధులు జమ చేసి ట్రస్టులను బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జయరాం, నాగరాజు, గుణశేఖర్, చలపతి, సర్కిల్ జేఏసీ చైర్మన్ వెల కటూరు గోపి, సర్కిల్ జేఏసీ కన్వీనర్ మురళి కార్తీక్ దామోదర్ రెడ్డి వేణుగోపాల్ బాలసుబ్రమణ్యం రమేష్ ఉమ్మడి జిల్లాలోని కార్మిక జేఏసీ నాయకులు మెంబర్లు పాల్గొన్నారు.

అన్నదాత సుఖీభవ పథకం అర్హుల జాబితా ప్రదర్శన

13వ తేదీ లోపు ఈకేవైసీ చేసుకోవాలి

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: అన్నదాత సుఖీభవ పథకం కోసం అర్హత కలిగిన రైతుల జాబితాను తిరుపతి రూరల్ మండలంలోని రైతు సేవ కేంద్రాల్లో ప్రదర్శించామని మండల వ్యవసాయ శాఖ అధికారి ఏ.వీ. సుబ్బారావు తెలిపారు. బుధవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. జాబితాలో తమ పేరు లేకపోయిన అర్హులైన రైతులు జులై 13వ తేదీ లోపు తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని సూచించారు. అలాగే, పథకంపై ఎవరైనా రైతులకు అభ్యంతరాలు ఉంటే, వారు అదే తేదీ లోపు రైతు సేవ కేంద్రాల్లో వినతిపత్రాలు సమర్పించవచ్చని తెలిపారు. రెవెన్యూ సంబంధిత సమస్యలపై భూమికి తప్పుగా ఆధార్ నంబర్ లింక్ కావడం, మ్యుటేషన్, కొత్త లింకేజీలు వంటి విషయాల్ని తహశీల్దార్ కార్యాలయంలో సరి చేసుకోవాలని, అనంతరం రైతు సేవ కేంద్రాల్లో గ్రీవెన్స్ సబ్మిట్ చేసిన వారికి పథకంలో అర్హత కల్పించబడుతుందని స్పష్టం చేశారు. ఇతర వివరాలకు రైతులు మండల వ్యవసాయ శాఖాధికారులను లేదా సంబంధిత సిబ్బందిని సంప్రదించాలని సూచించారు.

జంబు గోళం రోడ్డు బాగు చేయండి

- సిపిఐ నాయకుడు ధర్మయ్య

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: పదోమైలు నుండి జంబు గోళం రోడ్డు బాగు చేయాలని సిపిఐ నాయకులు కత్తి ధర్మయ్య ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంకు వినతిపత్రం అందించారు. మండలంలోని పుత్తేరి గ్రామంలో బుధవారం భూమి పూజ కార్యక్రమానికి హాజరైన సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంతో సిపిఐ నాయకుడు కత్తి ధర్మయ్య మాట్లాడుతూ, పదోమైలు ప్రధానరహదారి నుండి ఆర్ అనంతపురం, గోవిందప్ప నాయుడు కండ్రిగ, పూసల పల్లి, జంబు గోళం రోడ్డు సుమారు 6 కిలోమీటర్లు పెద్ద పెద్ద గుంతల ఏర్పడి రోడ్డు ధ్వంసం అయిందన్నారు, వర్షాకాలం ప్రయాణం చేయాలంటే వర్ణతీతంగా ఉన్నాది. అత్యవసర ప్రయాణానికి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. స్కూల్ పిల్లలు బడికి వెళ్లాలన్న, నిండు గర్భిణీలను ఆసుపత్రికి తీసుకు వెళ్లాలన్నా పరిస్థితులు అగమ్య గోచరంగా ఉన్నాయన్నారు. కోనేటిదిబ్బ గ్రామం నుండి చిన్నా గుంట, తహనగర్ గ్రామాలకు లింక్ రోడ్డు ఏర్పాటు చేయాలని కోరారు, గతంలో ఈ రోడ్డుకి భూమి పూజ జరిగినప్పటికీ పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయని వెల్లడించారు. ఎమ్మెల్యే స్పందిస్తూ మూడు నెలలు లోపు పనులు జరిగే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

రాణెమ్మకు చెవిరెడ్డి లక్ష్మీ పరామర్శ



విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం కుంట్రపాకం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అవినాష్ రెడ్డి తల్లిదండ్రులు బుజ్జిరెడ్డి, రాణెమ్మను బుధవారం మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ పరామర్శించారు. ఇటీవల జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన రాణెమ్మ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బుజ్జిరెడ్డి ఆరోగ్యం మెరుగుపడుతున్నందుకు సంతోషం వ్యక్తం చేస్తూ భగవంతుడు కుటుంబానికి ఆదరణగా ఉండాలని ప్రార్థించారు.

గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

పుత్తేరిలో సీసీ రోడ్డు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ఆదిమూలం

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: గ్రామాలాభివృద్దే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందంటూ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. మండలంలోని బుధవారం పుత్తేరి గ్రామంలోలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభ కార్యక్రమానికి సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల మన్ననలు పొందిన నాయకుడిని ప్రజాసేవనే ధ్యేయం, ప్రజల కోసం పనిచేయడం కోసమే తాను రాజకీయాలకు వచ్చానన్నారు. రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా ప్రజలను ఎన్నుకున్నారు ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించినందుకు ప్రజలకు ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానన్నారు. అనంతరం రూ.13 లక్షలతో నిర్మాణానికి సిద్ధం చేసిన సీసీ డ్రైనేజీ పనులుకి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీదేవి, ఎంపీడీవో వెంకటరత్నమ్మ, సర్పంచ్ రామ్మూర్తి, అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-రేణిగుంట: స్థానిక ఆర్.సి.ఎం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు బుధవారం స్కూల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని హెల్త్ సూపర్వైజర్. శివశంకర్ బుధవారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని అలాగే ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం, ఆరోగ్యవంతమైన మనిషిని మించి అదృష్టవంతులు మరొకరు లేరని చెప్పడంలో ఏమాత్రం సందేహం విద్యార్థులు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందని సృష్టిలోని అన్ని సంపదలకన్న ఆరోగ్యంగా జీవించడమే అసలైన సంపద ఆర్థికంగా ఎంత ఉన్నత స్థితిలో ఉన్న ఆరోగ్యం పై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. భోజనానికి ముందు చేతులను పరిశుభ్రంగా కడుక్కోవడంతో పాటు సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. నేటి బాలలే రేపటి పౌరులని విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటే సమాజం కూడా ఆరోగ్యంగా ఉంటుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎం .ఎల్. హెచ్. పి. స్రవంతి, ఆశా కార్యకర్తలు పద్మ వతి, అశ్విని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

విశాలాంధ్ర-పుత్తూరు: నారాయణ వనం దివంగత మాజీ ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతిని నారాయణ వనం మండల కేంద్రాల్లో డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహారం సర్కుల వద్ద ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. నారాయణవనం, మండల కేంద్రాల్లో జరిగిన కార్యక్రమాల్లో వైఎస్సార్సీపీ సమన్వయకర్త నూకతోటి రాజేష్ ఉమ్మడి జిల్లా క్రియా శీల కార్యదర్శి టి.రాకేష్ కిరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యుల సేవలతో ప్రజల మనసుల్ని గెలిచిన డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆయన కు నివాళులర్పిస్తూ, ఆయన విగ్రహానికి గజా పూలమాలలు సమర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీరి మాట్లాడుతూ నూకతోటి రాజేష్, ఉమ్మడి జిల్లాలో క్రియాశీల కార్యదర్శి టి.రాకేష్ కిరణ్ పేదవాడి గొప్పవాడిగా ఎదగాలి, రైతు రాజుగా ఎదగాలి అన్న కలను నెరవేర్చిన నాయకుడు డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి. ఆయన సేవలు నిరితాంతంగా ప్రజల మనసుల్లో నిలిచిపోతాయి అని చెప్పారు. అనంతరం వైఎస్ఆర్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో సత్యవేడు నియోజకవర్గ ఇన్చార్జి నూకత రాజేష్ ఉమ్మడి జిల్లా క్రియా శీల కార్యదర్శి టి.రాకేష్ కిరణ్ రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి అన్నాదొరై ఎంపీపీ దివాకర్ రెడ్డి మండల కన్వీనర్ సొరకాయలు మండల ఉపాధ్యక్షుడు అశోక్ ఎంపీటీసీలు సర్పంచులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు వందలాది మంది. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికుడికి అత్యుత్తమ పురస్కారం

సంత్ కబీర్ అవార్డుకి ఎంపికైన వెంకటగిరి వాసి

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: సంత్ కబీర్ అవార్డు అనేది చేనేత వారసత్వాన్ని సజీవంగా ఉంచడంలో విలువైన కృషి చేసిన అత్యుత్తమ నేత కార్మికులకు ప్రదానం చేసే భారత ప్రభుత్వ పురస్కారం. సాంప్రదాయ నైపుణ్యాలు, డిజైన్లపై జ్ఞానాన్ని వ్యాప్తి చేయడం ద్వారా గతం, వర్తమానం, భవిష్యత్తు మధ్య సంబంధాలను పెంపొందించడంలో అంకితభావం కోసం భారత ప్రభుత్వ వస్త్ర మంత్రిత్వ శాఖ 15వ శతాబ్దపు ఆధ్యాత్మిక కవి శ్రీ సంత్ సంత్ కబీర్ జ్ఞాపకార్థం దీనిని స్థాపించింది. ప్రతి ఏడాది, వస్త్ర మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వము సంత్ కబీర్ అవార్డుల ఎంపిక కొరకు చేనేత వృత్తిలో విలువైన కృషి చేసిన అత్యుత్తమ నేత కార్మికుల వివరాలను సంబధిత రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ విభాగాల ద్వారా ప్రతిపాదనలను తీసుకుని, వాటిని క్షుణ్ణంగా పరిశీలించిన తరువాత అవార్డ్ కి ఎంపికైన వారి వివరాలను అధికారికముగా తెలియపరుస్తారు. అలాగే 2024 సంవత్సరమునకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము నుండి తిరుపతి జిల్లాకి చెందిన లక్కా శ్రీనివాసులు ఎంపికైనట్లు తిరుపతి జిల్లా చేనేత, జౌళి శాఖ అధికారి, ఆర్.రమేష్ ప్రకటనలో తెలిపారు. వెంకటగిరి మండలము ,బొప్పవరం గ్రామం, సాలి కాలనీకి చెందిన లక్కా శ్రీనివాసులు జందాని వెంకటగిరి చీరలు నేయడంలో ఎంతో ప్రావీణ్యం కలవారు, గతంలో కూడా ఇతనికి చేనేత రంగంలో విశిష్ట సేవలు అందించినదానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ స్థాయిలో వివిధ అవార్డ్ లు కూడా పొందారని ఆ ప్రకటనలో తెలియజేశారు.

సింగిల్ విండో చైర్మన్‌గా కృష్ణమనేని సావిత్రి

విశాలాంధ్ర-పాకాల: పాకాల ప్రాథమిక సహకార సంఘం చైర్ పర్సన్‌గా పాకాల మండలం కావలి వారి పల్లి మాజీ సర్పంచ్, చంద్రగిరి నియోజక వర్గ టిడిపి మహిళ అధ్యక్షురాలు కృష్ణమనేని సావిత్రి నియమితుల య్యారు. రాష్ట్ర ప్రభుత్వం పాకాల ప్రాథమిక సహకార సంఘం కు నూతన కమిటీని బుధవారం ప్రకటించింది. కే.సావిత్రి చైర్ పర్సన్‌గా, జె.ఆనంద్, పాశం సునీల్ కుమార్ లను సభ్యులుగా నియమించింది. తనను సింగిల్ విండో చైర్ పర్సన్‌గా నియమితులయ్యేందుకు కృషి చేసిన చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నానికి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రాథమిక సహకార సంఘం చైర్ పర్సన్‌గా నియమితులైన కృష్ణవేణి సావిత్రికి పలువురు అభినందనలు తెలియజేశారు.

డెంగ్యూని తరిమికొడదాం..

సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకటయ్య

విశాలాంధ్ర-రేణిగుంట: డెంగ్యూని తరిమికొడదాం అని అవగాహన కార్యక్రమం విద్యార్థులతో ర్యాలీని ఆర్.సి.యం ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు బుధవారం నిర్వహించడం జరిగిందని సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకటయ్య తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమ కాటు ద్వారా ఆకస్మికంగా జ్వరంతో కూడిన కీళ్ల నొప్పులు, కండరాల నొప్పులు, కంటి లోపల భాగంలో నొప్పులు ఉంటే డెంగ్యూ వ్యాధి అని నిర్ధారించాలని కోరారు. ఇది ఈ డిస్ దోమ ద్వారా వ్యాపిస్తుందన్నారు. దీనిని టైగర్ దోమ అని కూడా అంటారని వివరించారు. ఈ వ్యాధి తొందరగా ఎక్కువ మందికి వ్యాధి వ్యాపించే అవకాశం ఉందన్నారు. ఈ దోమ మంచి నీటిలోనే గుడ్లు పెడుతుందన్నారు. అలాగే వ్యాధి లక్షణాలు జ్వరం, విపరీతమైన కండరాలు కీళ్లు, కళ్ళు నొప్పులు వాంతులతో డెంగ్యూ వ్యాధి మొదలవుతుందన్నారు. కొంతమందికి శరీరం పై ఎర్రటి దద్దుర్లు చిగుర్లు నుండి రక్తస్రావం ఉండవచ్చు అన్నారు. అదేవిధంగా నిర్ధారణ పరీక్షలు డెంగ్యూ జ్వరం నిర్ధారించడానికి మొదటి వారంలో రాపిడ్ కిట్టుతో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలాగే గర్భిణీ స్త్రీలు చిన్నపిల్లలు, ఇతర దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారిలో ప్రమాదం ఎక్కువ కాబట్టి త్వరగా చికిత్స చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.హెచ్.పి. స్రవంతి, ఆరోగ్య కార్యకర్త, ఆశ కార్యకర్తలు పద్మావతి, అశ్విని, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలి

విశాలాంధ్ర-పుత్తూరు: స్కీం కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని ప్రభుత్వ ఉద్యోగస్తులుగా గుర్తించాలి, కార్మికులు ప్రాణ త్యాగం చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను కొనసాగించాలి లేబర్ కోడ్ రద్దు చేయాలి. అనేక పోరాటాలు చేసి ప్రాణ త్యాగం చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను కొనసాగించాలి, లేబర్ కోడ్ లను రద్దు చేయాలి నగరి కేంద్ర కార్మిక సంఘాల పిలుపులో భాగంగా పచ్చిగా పలం ఈరోజు ఏఐటియుసి ఆధ్వర్యంలో విజయపురంలో మండల అధ్యక్షులు రవి అధ్యక్షతన ఆశ గ్రీన్ అంబాసిడర్ కార్మికులు నిరసన తెలియపరిచారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంలో ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ కార్మికులకు కనీస వేతనాలు అమలు పరచడంలో కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి ప్రదర్శిస్తున్నది. ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రీన్ అంబాసిడర్ కార్మికులకు పెండింగ్లో ఉన్న జీతాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం స్కీం కార్మికులకు వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించి ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి యేసుపాదం అధ్యక్షులు రవి ముత్తు ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులుషి బ నాయకులు లక్ష్మి సంపూర్ణ వరలక్ష్మి ఆశా కార్యకర్తల గ్రీన్ అంబాసిడర్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

రద్దు చేసిన కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి

విశాలాంధ్ర-పుత్తూరు: నగరి పట్టణంలో ఏఐటీయూసీ సిఐటియు ఆధ్వర్యంలో వేలన్ పెరుమాళ్ ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఖరిని నిరసిస్తూ నగరిలో టవర్ క్లాక్ దగర మానవ హారం నిర్వహించడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య సిఐటియు కార్యదర్శి పెరుమాళ్ దానకోటి సిపిఐ పార్టీ సెక్రెటరీ వేలన్ మురళి భాష మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 44 చట్టాలను నాలుగు కోడులుగా విభజించి కార్మికులకు సంఘాలు పెట్టుకోకుండా హక్కుల కోసం పోరాటం చేయకుండా దుర్మార్గమైన చట్టాలను తీసుకురావడం జరిగిందన్నారు. అంతే కాకుండా ప్రభుత్వ రంగ సంస్థలైన బిఎస్ఎన్ఎల్ ఎల్ఐసి పోర్ట్స్ విశాఖ స్టీల్ ఫ్యాక్టరీ తదితర రంగాలను అప్పనంగా తన అనుయాయులకు కట్టబెట్టడం మరియు రైతుకు గిట్టుబాటు ధర కల్పించకుండా పోవడం జరిగిందన్నారు. నిత్యావసర ధరలను అదుపు చేయలేక పోవడం పెట్రోల్ డీజిల్ విద్యుత్తు వాటన్నిటిని అద్దు అదుపు లేకుండా పెంచుకుంటూ పోవడం మరియు అసంఘటిత రంగంలో పనిచేస్తున్నటువంటి ఆశ అంగన్వాడి మిడ్ డే మీల్స్ తదితర కార్మికులకు కనీస వేతనం 26000 ఇవ్వాలని సుప్రీంకోర్టు మెట్టికాయలు వేసిన ఇవ్వకుండా మొండిగా ప్రవర్తించడం మరియు వేజ్ బోర్డు ఏర్పాటు చేయకుండా సంవత్సరాల తరబడి కాలయాపన చేయడం మరియు హమాలీ ఆటో రంగాలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఈపీఎఫ్ ఈఎస్ఐ వర్తింపజేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు పద్ధతిన కార్మికులను తీసుకోవడం మానుకోవాలని వివిధ డిపార్ట్మెంట్లో ఖాళీగా ఉన్న ఖాళీలలో ఉద్యోగాలు భర్తీ చేయాలని మరియు ఇప్పటికే కాంట్రాక్టు పద్ధతిలో ట్రాన్స్కో జెన్కో ఎస్పీడీసీఎల్ ఆర్టీసీ మునిసిపల్ తదితరులు రంగాల్లో పనిచేస్తున్నటువంటి కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య సి ఐ టి యు సెక్రటరీ పెరుమాళ్ షణ్ముగం సిపిఐ పార్టీ నగరి పట్టణ కార్యదర్శి వేలన్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సెక్రటరీ మురళి ఏఐటీయూసీ నాయకులు ఆటో టాక్సీ యూనియన్ నాయకులు భాష శేఖర్ ఏఐటియుసి నాయకులు సుబ్రమణ్యం రాజేంద్ర చినరాస్ సతీష్ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చందామరై విజయ లక్ష్మీ అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు (సి ఐ టి యు మరియు ఏఐటీయూసీ) నాయకులు దనకోటి శాంతి మునెమ్మ బుజ్జి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు రాము దశరథ, యువజన సంఘం నాయకులు తంగ రాజ్ సందీప్ ముత్తు సురేష్ రాజ్ కోటి కుమరేశన్ మైలుసామి తోపాటు దాదాపు 250 మంది పాల్గొన్నారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పునరాలోచించుకొని నూతనంగా తీసుకొచ్చిన కార్మిక చట్టాలను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వ రంగ సంస్థలను కొనసాగించాలని ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ పద్ధతి కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.

కార్మిక వ్యతిరేక విధానాలు రద్దుచేయండి

విశాలాంధ్ర-గంగవరం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ఉద్యోగ, ఉపాధ్యాయ, పేదల వ్యతిరేక విధానాలను విడనాడాలని, రద్దు చేసిన కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని బుధవారం మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో అంబేద్కర్ భవనం నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి కొనసాగిన ర్యాలీలో మా కోరికలు న్యాయమైనవే అంటూ విఆర్ఏలు, సంఘమిత్రలు, వ్యవసాయ కార్మికులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కన్వీనర్ భువనేశ్వరి కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అన్నూరు ఈశ్వర్, మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాలరాసిందని, కార్మికులకు వ్యతిరేకంగా, యజమానులు అనుకూలమైన నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చి ద్రోహం చేసిందని విమర్శించారు. పంటలకు మద్దతు ధరలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో గత వైసిపి ప్రభుత్వం, ప్రస్తుత కూటమి ప్రభుత్వాలు కూడా కేంద్రంలోని బిజెపికి వత్తాసు పలుకుతూ అవే విధానాలు అమలు చేస్తున్నాయని విమర్శించారు. లేబర్ కోడ్‌లు అమలైతే కార్మికులు కట్టుబానిసలుగా మారిపోతారని చెప్పారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంటు చేయాలని, పంచాయతీ కార్మికులకు కనీస వేతనం 21వేలు ఇవ్వాలని, జీవో 132. 142. 680 అమలు చేయాలని, టెండర్లపై హైకోర్టు తీర్పు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులకు పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలని, కనీస వేతనం, గుర్తింపు కార్డులు, సబ్బులు, నూనె, గ్లౌజులు, మాస్కులు, వివిధ రకాల సెలవులు, పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని కోరారు. కార్మికుల తొలగింపును ఆపాలన్నారు. అంగన్వాడి, ఆశ మధ్యాహ్నం భోజనం, యానిమేటర్, విఆర్ఏ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు డివిజన్ కార్యదర్శి ప్రకాష్, సిఐటియు నాయకులు వరలక్ష్మి, చంద్రబాబు మణి, పిచ్చయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శివ, కెవిపిఎస్ నాయకులు సుబ్రహ్మణ్యం నరసింహులు మరియు తదితరులు పాల్గొన్నారు.

దేశ సంపదను సృష్టించే కష్టజీవులకు అండగా మేము సైతం

విశాలాంధ్ర-తిరుపతి: దేశ వ్యాప్తంగా బుధవారం జరిగిన సమ్మెకు మేము సైతం అంటూ ఎస్వీ యూనివర్సిటీలో విద్యార్థులు నిరసన చేశారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చి మా తల్లితండ్రుల పని దినం పై దాడి చేస్తుంది విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర సహాయ కార్యదర్శి బండి చలపతి, జిల్లా కార్యదర్శి భగత్ రవి, జిల్లా అధ్యక్షులు అక్బర్, జిల్లా కార్యదర్శి చిన్న, జిల్లా కార్యదర్శి ఆశ, జిల్లా కార్యదర్శి లోకేష్, రాష్ట్ర కార్యదర్శి మల్లికార్జున, జిల్లా కార్యదర్శి ప్రవీణ్, ఉదయ్ మాట్లాడారు. దేశంలోని కార్మికుల ఆదాయం రోజు రోజుకి తగ్గిపోతుంది అని, ఎంత కష్టపడినా అప్పులు తప్ప ఆదాయలు లేక మా చదువులను కూడా ఒకపూట తిని తినకుండా కష్టపడి చదివిస్తున్నా రన్నారు. పోరాడి సాధించు కున్న హక్కులు అన్ని కూడా ఒక్క కలం పోటు తో రద్దు అవుతాయి అని, నిరుద్యోగ సంఖ్య విపరీతంగా పెరిగి నేటి విద్యార్థులు రేపటి నిరుద్యోగులు గా మారి ప్రమాదం ఉంది అని, ఇప్పటికే వేతనాలు పెంచకుండ పని గంటలు పెంచి లక్షల సంఖ్యలో పని చేయడానికి యువత సిద్ధంగా ఉన్న వారికీ పని ఇప్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలం చెందాయన్నారు. ఈ లేబర్ కోడ్స్ వల్ల కార్మికుల హక్కులు అన్నిటిని కాలరాసి కార్పొరేట్ శక్తులకు దోచుకోడానికి మరింత సులువుగా ఈ చట్టాలు ఉన్నాయన్నారు. ఈ లేబర్ కొడ్స్ ను వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శివ శంకర్, మహేంద్ర నాయక్, భార్గవ్, యూనివర్సిటీ ప్రెసిడెంట్ నరసన్న, గీత, శివ, బాలాజీ, యోగి పాల్గొన్నారు.

మరో మైలురాయిని అధిగమించిన శ్రీసిటీ వీఆర్వీ పరిశ్రమ

విశాలాంధ్ర-సత్యవేడు: శ్రీసిటీలోని క్రయోజెనిక్ ట్యాంకుల తయారీ అగ్రగామి సంస్థ యుఎస్ఏ చార్ట్ ఇండస్ట్రీస్ కు చెందిన వీఆర్వీ ఆసియా పసిఫిక్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ, ఖతార్‌లోని ఎయిర్ లిక్విడ్ సంస్థకు అధిక సామర్థ్యం కలిగిన (సూపర్-సైజ్) లిక్విడ్ నైట్రోజన్ స్టోరేజ్ ట్యాంక్‌ను ఎగుమతి చేయడం ద్వారా మరో ప్రధాన మైలురాయిని అధిగమించింది. ఎయిర్ లిక్విడ్ ప్రపంచంలోని ప్రముఖ పారిశ్రామిక వాయువుల తయారీ మరియు సేవల సంస్థ.ఇది 75 కంటే ఎక్కువ దేశాలలో ఆరోగ్య సంరక్షణ, ఏరోస్పేస్ రంగాల పరిశ్రమలకు నాణ్యమైన ఉత్పత్తులను అందించడంలో ప్రసిద్ధి చెందింది.ప్రస్తుతం ఎగుమతి చేస్తున్న 47 మీటర్ల పొడవు,6 మీటర్ల వ్యాసం,214 టన్నుల బరువు కలిగిన భారీ క్రయోజెనిక్ ట్యాంక్, వీఆర్వీ అధునాతన ఇంజనీరింగ్ సామర్థ్యాలకు ప్రతీకగా నిలుస్తుంది. మంగళవారం ఇందుకు సంబంధించిన మొదటి ఎగుమతి ట్యాంకును 192-చక్రాల మల్టీ-యాక్సిల్ వాహనం ద్వారా కృష్ణపట్నం పోర్టుకు తరలించారు.ఈ సరఫరా ద్వారా అంతరిక్ష రంగం అవసరాలకు అనుగుణంగా భారీ క్రయోజెనిక్ నిల్వ ట్యాంకుల తయారీలో ప్రపంచవ్యాప్తంగా మరింత గుర్తింపు వీఆర్వీకి దక్కింది. ఆత్మనిర్భర్, 'మేక్ ఇన్ ఇండియా' చొరవ మేరకు నిబద్ధత, కృషితో కీలక రంగంలో ఎగుమతులు చేపట్టి మరో మైలు రాయిని అధిగమించిన వీఆర్వీ సంస్థను ప్రశంసిస్తూ, వీఆర్వీ యాజమాన్యానికి సిబ్బందికి శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన ప్రకటనలో అభినందనలు తెలిపారు. శ్రీసిటీలో ప్రవేశించిన మొట్టమొదటి సంస్థ వీఆర్వీ అని, దిగుమతులకు ప్రత్యామ్నాయంగా ఎగుమతులు చేపడుతూ ప్రపంచ సరఫరా గొలుసుకు దోహదపడుతున్న వీఆర్వీ పనితీరు స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు. భారతదేశంలో దాదాపు 17 సంవత్సరాలుగా నాణ్యత, నూతన ఆవిష్కరణలతో వీఆర్వీ సంస్థ,ఇస్రో మరియు యుఎస్ఏ లోని ఒక ప్రైవేట్ ఏరోస్పేస్ సంస్థతో సహా ప్రముఖ సంస్థలకు విశ్వసనీయ భాగస్వామిగా మారింది. కోవిడ్-19 సంక్షోభ సమయంలో కీలక పాత్ర పోషించి దేశవ్యాప్తంగా వైద్య ఆక్సిజన్ సిలిండర్లు,నిల్వ ట్యాంకులను వీఆర్వీ సరఫరా చేసింది.శ్రీసిటీ విరాళంగా తిరుపతి స్విమ్స్, బర్డ్, రుయా హాస్పిటల్స్ తో సహ తిరుపతి, నెల్లూరు జిల్లాలలోని ప్రభుత్వ ఆసుపత్రులకు అందచేసిన ఆక్సిజన్ నిల్వ ట్యాంకులను సకాలంలో సరఫరా చేసి వీఆర్వీ ఎంతో సహకరించింది.

జిల్లా సత్వర చికిత్స కేంద్రంలో చిన్నారులకు నాణ్యమైన వైద్యసేవలు

ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

విశాలాంధ్ర - చిత్తూరు: చిన్నపిల్లలలో వైకల్యం ను తగ్గించడానికి , త్వరిత చికిత్స కల్పించడమే డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ లక్ష్యమని చిత్తూరు ఎం పి దగ్గుమళ్ళ ప్రసాద్ రావు పేర్కొన్నారు. జిల్లా ప్రధాన ఆసుపత్రి నందు జిల్లా బాలల సత్వర చికిత్స కేంద్రమును 178.21 లక్షల రూపాయలతో ఎన్ హెచ్ఎం గ్రాంట్ నిధులతో చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద్ రావు, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ లు ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో భాగంగా రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమ్ వాహనం ను ముఖ్య అతిథులు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎం పి మాట్లాడుతూ డిఈఐసి కేంద్రం ఆర్ బి ఎస్ కే రాష్ట్ర బాల ఆరోగ్య స్వస్థ కార్యక్రమం కింద ఎన్ హెచ్ ఎం జాతీయ ఆరోగ్య మిషన్ పరిపాలనలో పనిచేస్తుందని, చిన్నపిల్లలలో వైకల్యం తగ్గించడానికి త్వరిత గుర్తింపు త్వరిత చికిత్స కల్పించడమే ఈ కేంద్రం లక్ష్యం అని అన్నారు. ఈ కేంద్రం నాలుగు రకాల లోపాలపై ప్రధానంగా పనిచేస్తుంది. ఇందులో పుట్టుక సమయంలో లోపాలు, అభివృద్ధి లోపాలు, వ్యాధుల ద్వారా వచ్చే లోపాలు, పౌష్టికాహార లోపాలు మొత్తం 30 ఆరోగ్య సమస్యలు ఎంపిక చేయబడి స్క్రీనింగ్, త్వరిత గుర్తింపు ఉచిత చికిత్సకు లోబడి పని చేస్తాయన్నారు. 0-6 సంవత్సరాల పిల్లల నిర్వహణ ప్రత్యేకంగా డిఈఐసి స్థాయిలో జరుగుతుందని, 6-18 సంవత్సరాల పిల్లలు పరిస్థితులు స్థానిక ప్రభుత్వం ఆరోగ్య కేంద్రాల ద్వారా నిర్వహించబడతాయని తెలిపారు. ఈ కేంద్రం లో చిన్నపిల్లల వైద్య నిపుణులు, దంత వైద్యులు, శ్రవణ, వాక్కు చికిత్స నిపుణులు, శారీరక థెరఫీ నిపుణులు, కంటి నిపుణులు, క్లినికల్ సైకాలజిస్ట్, మొదలగు స్పెషలైజేషన్ వారు ఇందులో పనిచేస్తారని, ఈ అవకాశాన్ని అవసరమైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రధాన వైద్యశాల ప్రాంగణంలో రూ.178.21 లక్షలతో డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ జిల్లా బాలల ముందస్తు చికిత్స కేంద్రంను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. పుట్టిన పిల్లల్లో దాదాపు 5 శాతం మంది పిల్లలు నడవలేక పోవడం, మాట్లాడ లేకపోవడం, మానసిక, శారీరక ఎదుగుదల లేకపోవడం, తదితర లోపాలు ఉన్నాయని, వారికి థెరపీ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కేంద్రంలో చిన్న పిల్లల వైద్య నిపుణులతో పాటు, స్పీచ్ థెరపిస్ట్, ఈ ఎన్ టి స్పెషలిస్ట్, ఫిజియోథెరపిస్ట్ లు అందుబాటులో ఉంటారని, అవసరం ఉన్న వారు సదుపాయాన్ని వినియోగించుకోవాలన్నారు. సాధారణంగా 3సం.ల నుండి 6 సం.ల వయసు లోపు పిల్లలకు ఇటువంటి లోపాలు ప్రారంభమవుతాయని, వాటిని సకాలంలో గుర్తించి వైద్యం అందిస్తే సమస్యను పరిష్కరించవచ్చన్నారు. జిల్లాలో సుదూర ప్రాంతాల నుండి జిల్లా ప్రధాన వైద్యశాలకు రావడం ఇబ్బందికారంగా ఉంటుందన్న ఉద్దేశంతో ప్రతి నియోజకవర్గానికి ఒక డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. దీనితో పాటు ప్రైవేట్ ఆసుపత్రుల ద్వారా కూడా ఈ వైద్య సేవలను అందించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రస్తుతం చిత్తూరు లోని డిఐసి కేంద్రం నుంచి 50 మంది పిల్లలకు వైద్యం అందించబడుతుందని తెలిపారు. చిత్తూరు ఎం ఎల్ ఏ మాట్లాడుతూ . . చిత్తూరు జిల్లా ప్రధాన వైద్యశాల ప్రాంగణంలో డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం ఒక శుభ పరిణామమని, ఈ సేవా కేంద్రంలో మానసిక, శారీకరక ఎదుగుదల లేని పిల్లలకు అత్యాధునిక వైద్య సదుపాయాలను అందించడం జరుగుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పురపాలక మేయర్ అముద, చుడా చైర్మన్ కటారి హేమలత, డి ఎం అండ్ హెచ్ ఓ డా. సుధారాణి, డాక్టర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తొండమనాడులో సీపీఐ నారాయణ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ బుధవారం శ్రీకాళహస్తి మండలం తొండమనాడుకు వెళ్లారు. అక్కడ మోతుబరి రైతు బర్రె హేమభూషణ్ రెడ్డి ఆహ్వానం మేరకు వారి ఇంటికి వెళ్లారు. సుప్రీంకోర్టులో న్యాయవాదులుగా ఉన్న బర్రె హేమభూషణ్ రెడ్డి, బర్రె సుదర్శన్ రెడ్డి కుమారులు బర్రె పార్థసారధిరెడ్డి, బర్రె లోకేష్ రెడ్డితో కొద్దిసేపు ముచ్చటించారు. దేశ అత్యున్నత న్యాయస్థానంలో న్యాయవాదులుగా ఉన్న వారిరువురిని అభినందించారు. శ్రీకాళహస్తి నుంచి ఢిల్లీ స్థాయికి ఎదగడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని నారాయణ వారిని ఆశీర్వదించారు. అనంతరం బర్రె హేమభూషణ్ రెడ్డి ఇంటిలోనే మధ్యాహ్న భోజనం చేశారు. శ్రీకాళహస్తి తాజా రాజకీయ పరిస్థితులపై కొద్దిసేపు చర్చించుకున్నారు. ఈయన వెంట సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు, జిల్లా కార్యదర్శి పి.మురళి, నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య ఉన్నారు.

శ్రీ సిటీని సందర్శించిన కేంద్ర గృహనిర్మాణ శాఖ కార్యదర్శి శ్రీ నివాస్ బృందం

- కార్మికుల గృహ నిర్మాణాలు, సుస్థిర పట్టణాభివృద్ధికి హామీ

విశాలాంధ్ర-సత్యవేడు: కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఆర్.శ్రీనివాస్ కటికితల, ఆ శాఖ సంయుక్త కార్యదర్శి (అమృత్ పథకం) ఇషా కాలియా, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ ఎన్.మౌర్య, సాంకేతిక సలహాదారు రోహిత్ కక్కర్ తో కలసి బుధవారం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) సతీష్ కామత్ ఆయనకు సాదర స్వాగతం పలికి, శ్రీసిటీ ప్రణాళిక, ప్రస్థానం, పారిశ్రామిక ప్రగతి గురించి వివరించారు. చర్చల సందర్భంగా, శ్రీసిటీలో అభివృద్ధి చెందుతున్న సామాజిక వసతులపై ప్రత్యేక ప్రదర్శన ఇచ్చారు. గృహ సముదాయాలు, విద్యా వసతులు, షాపింగ్ కేంద్రాలు, ఇతర కీలక సౌకర్యాల గురించి హైలైట్ చేశారు. అలాగే ఇక్కడ అమలు చేస్తున్న సమర్ధవంతమైన నీటి వనరుల నిర్వహణ, మురుగు నీటి రీసైక్లింగ్, ఘన వ్యర్థాల నిర్వహణ, హరితహిత చర్యలు, ఇతర సుస్థిరత కార్యక్రమాలను వివరించారు. టౌన్‌షిప్ ల అభివృద్ధి ద్వారా "వాక్ టు వర్క్" ఆవశ్యకతను ప్రస్తావిస్తూ, ఇందుకోసం అవసరమైన సహకారం అందించాలని కార్యదర్శికి విన్నవించారు. ప్రస్తుత పారిశ్రామిక కార్యకలాపాలు, భవిష్యత్తు విస్తరణ వ్యూహాలు, మౌళిక సదుపాయాలు, నివాస గృహాల డిమాండ్ ముఖ్యంగా డార్మిటరీలు మరియు తక్కువ ఆదాయ వర్గాలకు సరసమైన అద్దె గృహాలపై శ్రీనివాస్ లోతైన చర్చల్లో పాల్గొన్నారు. ఇతర పారిశ్రామిక ప్రాంతాలలో విజయవంతమైన గృహ ప్రణాళికల నమూనాలను అధ్యయనం చేయాలని, కేంద్ర గృహ నిర్మాణశాఖ మార్గదర్శకాలకు అనుగుణంగా వినూత్న ప్రతిపాదనలతో ముందుకు రావాలని ఆయన శ్రీసిటీ బృందానికి సూచించారు. అనంతరం, పారిశ్రామిక ప్రతినిధులతో చర్చల్లో పాల్గొన్న ఆయన, ప్రధానంగా మహిళా ఉద్యోగులకు చౌకధర అద్దె గృహాలను అందుబాటులోకి తేవడంలో ప్రభుత్వ సహకారం, ఇతర అంశాలపై చర్చించారు. సమగ్ర పట్టణాభివృద్ధి మరియు గృహ నిర్మాణాల విషయంలో మంత్రిత్వ శాఖ నుండి పూర్తి సహకారం అందిస్తామని ఈ సందర్భంగా శ్రీనివాస్ హామీ ఇచ్చారు. కేంద్ర గృహనిర్మాణశాఖ ఉన్నతాధికారులు శ్రీసిటీ పర్యటనకు రావడం తాము గౌరవప్రదంగా భావిస్తున్నామని శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తెలిపారు. వారి విలువైన సూచనలు శ్రీసిటీ అభివృద్ధికి మరింత దోహదపడతాయని, ముఖ్యంగా సామాజిక మౌళిక సదుపాయాలు, గృహ వసతులను మెరుగుపరచడంలో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. పారిశ్రామిక ప్రతినిధులతో చర్చల ద్వారా మౌళిక సదుపాయాలు మరియు కార్మిక నివాసాలకు సంబంధించి వారు తమ అభిప్రాయాలను పంచుకునే అవకాశం దక్కిందన్నారు.

14, 15 తేదీల్లో ఆర్జిత సేవలు, విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో జూలై 15న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. జూలై 16వ తేదీన ఆణివార ఆస్థానం సందర్భంగా ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ.సాధారణంగా సంవత్సరంలో నాలుగు సార్లు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనాన్ని నిర్వహించడం ఆనవాయితీ. ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు మంగళవారం ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.ఇందులో భాగంగా ఉదయం 6 గంటలకు ప్రారంభ మయ్యే తిరుమంజనం కార్యక్రమం సుమారు 5 గంటలపాటు కొనసాగనుంది. తిరుమంజనం కార్యక్రమం అనంతరం స్వామివారి మూలవిరాట్టుకు ఆలయ అర్చకులు ఆగమోక్తంగా పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తారు.అనంతరం మధ్యాహ్నాం 12 గంటల నుండి భక్తులను స్వామివారి దర్శనానికి అనుమతిస్తారు. తిరుమంజనం కారణంగా మంగళవారంనాడు నిర్వహించే అష్టదళపాద పద్మారాధన సేవను టీటీడీ రద్దు చేసింది.జూలై 16న శ్రీవారి ఆలయంలో ఆణివార ఆస్థానంతిరుమల శ్రీవారి ఆలయంలో జూలై 16వ తేదీన సాలకట్ల ఆణివార ఆస్థానం పర్వదినం ఘనంగా జరుగనుంది.చారిత్రక నేపథ్యం :సాధారణంగా ప్రతి సంవత్సరం సౌరమానం ప్రకారం దక్షిణాయన పుణ్యకాలంలో కర్కాటక సంక్రాంతినాడు ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారు. అయితే సౌరమానాన్ని అనుసరించే తమిళుల కాలమానం ప్రకారం ఆణిమాసం చివరి రోజున నిర్వహించే కొలువు కావడంతో ఆణివార ఆస్థానం అని పేరు. పూర్వం మహంతులు దేవస్థాన పరిపాలనను స్వీకరించిన రోజు అయిన ఈ ఆణివార ఆస్థానం పర్వదినంనాటి నుండి టీటీడీ వారి ఆదాయ వ్యయాలు, నిల్వలు తదితర వార్షిక లెక్కలు ప్రారంభమయ్యేవి. టీటీడీ ధర్మకర్తల మండలి ఏర్పడిన తరువాత వార్షిక బడ్జెట్‌ను మార్చి ఏప్రిల్ నెలలకు మార్చారు.

ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ పై దాడి

ఖండించిన ప్రజా ప్రతినిధులు ప్రజా సంఘాల నేతలు

విశాలాంధ్ర- చిత్తూరు: వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి బంగారుపాలెం పర్యటనలో భాగంగా చిత్రీకరణ నిమిత్తం వచ్చిన ఆంధ్రజ్యోతి చిత్తూరు సీనియర్ స్టాఫ్ ఫోటోగ్రాఫర్ శివకుమార్ పై వైసీపీ శ్రేణులు దాడికి పాల్పడ్డారు. బుధవారం బంగారుపాలెం మామిడికాయల యార్డ్ వద్ద ఫోటోలు తీస్తున్న ఫోటోగ్రాఫర్‌ను కొట్టడం తోపాటు కెమెరాకు సంబంధించి మెమరీ కార్డుని లాక్కుని అమానుషంగా ప్రవర్తించారు. ఫోటోగ్రాఫర్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చిత్తూరు జిల్లా ఏపీయూడబ్ల్యూజే నేతలు అశోక్ కుమార్, కాళీ, మురళీకృష్ణ, చిత్తూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రమేష్ బాబు తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఇటువంటి దాడులు గర్హనీయం. ఫోటోగ్రాఫర్ కు పాత్రికేయుల తరఫున సంఘీభావం తెలియజేస్తున్నట్లు తెలిపారు. దాడికి పాల్పడ్డ అల్లరి మూకలపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఈ దాడిని చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే జగన్మోహన్, చూడ చైర్ పర్సన్ కటారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ ఎమ్మెల్యే మనోహర్ సిపిఐ జిల్లా కార్యదర్శి నాగరాజు, కార్యవర్గ సభ్యుడు దాసరి చంద్ర, జిల్లా బిజెపి అధ్యక్షులు జగదీశ్వర్ నాయుడు, చిత్తూరు నగర కాంగ్రెస్ అధ్యక్షులు టిక్కి రాయల్, పలు ప్రజా సంఘాల నేతలు, ప్రజాప్రతినిధులు తీవ్రంగా ఖండించారు.